SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ మంగళవారం 15-9-1970 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 57 సంచిక 164 6 పుటలు 12 పైసలు

303380

ఆంధ్రపత్రిక వార్షిక చందా వివరాలు

	ఏజెంటుద్వారా రు. పై.	పోస్టుద్వారా రు. పై.
సంవత్సర చందా	20-80	26-00
అర్ధ సంవత్సరం	10-40	13-00
మూడు నెలలకు	5-20	6-50
విడి ప్రతి	0-40	

ఆంధ్రపత్రిక చందా వివరాలు

	పోస్టు ద్వారా	ఏజంటుద్వారా
సంవత్సర చందా	54-00	44-00
అర్ధ సంవత్సరం	27-00	22-00
3 మాసములు	13-50	11-00
నెల చందా	4-50	3-75

మేనేజరు,
ఆంధ్ర పత్రిక.

సంస్థానాధీశులగుర్తింపురద్దు: అక్టోబర్ 14నసుప్రీంకోర్టువిచారణ

రాష్ట్రపతిఉత్తర్వునునిలిపివేస్తూ ఎక్స్‌పార్టీస్టేఇవ్వడానికితిరస్కృతి

ప్రతివాదుల జాబితా నుంచి రాష్ట్రపతి పేరు తొలగింపు:రాష్ట్రప్రభుత్వాలకుకూడానోటీసులు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14 : మాజీ సంస్థానాధీశులకు గుర్తింపు ఉపసంహరిస్తూ, వారి హక్కులను, భరణాలనురద్దుచేస్తూ రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వుపై దాఖలుచేయబడిన రిట్ దరఖాస్తులను సుప్రీంకోర్టువారు నేడు విచారణకు స్వీకరించారు.

ఈ అంశంపై విచారణ జరుపటానికి సుప్రీం కోర్టుకు అధికారం ఉన్నదా లేదా అనే అంశంపై వాదోపవాదాలతో అక్టోబరు 14వ తేదీన యీ దరఖాస్తులపై విచారణ ప్రారంభం అవుతుంది.

రాష్ట్రపతి ఉత్తర్వుపై ఎక్స్ పార్టీ స్టే యివ్వాలని సంస్థానాధీశుల తరపున చేయబడిన విజ్ఞప్తిని ప్రధాన న్యాయమూర్తి శ్రీ హిదయతుల్లా అధ్యక్షతన గల ఏడుగురు న్యాయమూర్తుల గల బెంచ్‌వారు తిరస్కరించారు.

సుప్రీంకోర్టు అధికారం : ప్రధాన న్యాయమూర్తి అనుమానం

ఈ దరఖాస్తులపై తీర్పు యిచ్చే అధికారం సుప్రీం కోర్టుకు గలదా అన్న విషయం అనుమానాస్పదమని ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్నారు. అందుచేత గుర్తింపు రద్దు న్యాయ సమ్మతం కాదని తాత్కాలికంగా కూడా కోర్టు వారు యిప్పుడు అనుకోవటానికి వీలులేదని ఆయన పేర్కొన్నారు.

దరఖాస్తులను విచారిస్తున్న బెంచ్‌లో ప్రధాన న్యాయమూర్తి, న్యాయమూర్తులు శ్రీ సెలట్, శ్రీ భార్గవా, శ్రీ మత్తన్, శ్రీ వైద్యలింగం, శ్రీ ఎ. ఎన్. రే, శ్రీ దువా ఉన్నారు.

దరఖాస్తుదారుల తరపున న్యాయవాది శ్రీ పాల్కివాలా దరఖాస్తులను సమర్పిస్తూ ఉత్తర్వులోని న్యాయా న్యాయాలను తెలుసుకొనటానికి దాఖలు చేయబడినట్లు పేర్కొన్నారు. గ్వాలియర్, ఉదయపుర్, నాభా, సంఘర్, కచ్‌ల మాజీ సంస్థానాధీశుల తరపున ఆయన యీ దరఖాస్తులను సమర్పించారు.

రాష్ట్రపతి ఉత్తర్వు దురుద్దేశ్యభరితమైనది గాబట్టి యీ దరఖాస్తులను దాఖలు చేస్తున్నట్లు శ్రీ పాల్కివాలా అన్నారు.

ప్రభుత్వం తరపున అటార్నీ జనరల్ శ్రీ నిరేన్‌డే వాదిస్తూ మాజీ సంస్థానాధీశులను గుర్తింపటమనేది రాష్ట్రపతికి గల రాజకీయాధికారం గాబట్టి యీ విషయంలో కోర్టు వారికి విచారించే అధికారం లేదని అన్నారు.

ఇది అయిదు నిముషాలలో పరిష్కరించగల వ్యవహారం కాదని ప్రధాన న్యాయమూర్తి శ్రీ హిదయతుల్లా చెబుతూ తాము డిసెంబర్ 17వ తేదీనపదవీ విరమణ చేస్తున్నామనీ, ఆలోగా ఈ విచారణలో తీర్పు యివ్వటానికి తగు వ్యవధి అవసరమనీఅన్నారు.

అక్టోబరు 3వ తేదీలోగా అటార్నీ జనరల్ తమ అఫిడవిట్ దాఖలు చేయాలనీ దరఖాస్తుదారుల తరపున జవాబు అక్టోబర్ 13 కల్లా సిద్ధంగా ఉండాలనీ కోర్టు వారు ఆదేశించారు. అక్టోబరు 14 నుండి వాదోపవాదాలు జరుగాలని కోర్టువారు నిర్ణయించారు.

ప్రతివాదిగా రాష్ట్రపతి ఉండనక్కరలేదు

దరఖాస్తు విచారణలో ప్రతివాదిగా రాష్ట్రపతి పేరును తీసివేయాలని కోర్టు వారు ఆదేశించారు.

రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతి జారీ చేసిన చర్యలకు ఏ న్యాయ స్థానంలోనూ రాష్ట్రపతి జవాబు చెప్పుకోక్కర లేదని రాజ్యాంగం స్పష్టంగా పేర్కొంటున్నట్లు ప్రధాన న్యాయమూర్తి అన్నారు.

ఇంతకు ముందు ఒకసారి రాష్ట్రపతి స్వయంగా కోర్టుకు రావటాని ఎన్నికల దరఖాస్తు వ్యక్తిగతంగా ఆయనకు వ్యతిరేకంగా వేయబడటమేనని ప్రధాన న్యాయమూర్తి అన్నారు.

రాష్ట్రపతి పేరును వదిలి వేయటానికి తాము అంగీకరిస్తున్నట్లు శ్రీ పాల్కివాలా అన్నారు.

భరణాల వ్యవహారంలో రాష్ట్ర ప్రభు

మిగతా 1 వ పేజీలో

ఇందిరా ప్రభుత్వ చ్యుతికి ఉద్యమం

మార్క్సిస్ట్ నాయకుడు జ్యోతిబాసు విజ్ఞప్తి

త్రిపుర్, సెప్టెంబరు 14: కేంద్రంలో ఇందిరాగాంధి ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు కేరళలో ఎన్నికల అనంతరం వెంటనే ఆందోళన ప్రారంభించడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీ జ్యోతిబాసు పిలుపు నిచ్చారు.

త్రిపుర జీపుల కష్టంతో నింపబడిన సభను పేంపొందించడం ఇందిర ప్రభుత్వం పట్ల ప్రజలకు ఆయన ఆరోపించారు.

త్రిపుర్ వియోజక వర్గంలో మార్క్సిస్టుల మద్దతు పొందిన ఇండిపెండెంట్ అభ్యర్థి జోసెఫ్‌ముందాపట్టీకి మద్దతుగా జరుగుతున్న ఎన్నికల సభలో శ్రీ జ్యోతిబాసు పాల్గొంటారు

రామన్న ఎన్నికలో మినిస్టర్ పదవిని దుర్వినియోగపరచి చిత్తూరు ఒడించాలి ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

—o:o—

రాష్ట్రపతి

హైదరాబాదు, సెప్టెంబరు 14 :— రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి బెంగుళూరు పర్యటన ముగించుకొని యీ మధ్యాహ్నం ఇక్కడకు వచ్చారు.



8వ తేదీన లుసాకాలో నిబంధ రాజ్యాధినేతల సమావేశంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రసంగించినప్పటి చిత్రం.

నిరుద్యోగ సమస్య శీఘ్ర పరిష్కార అవశ్యకత

హైదరాబాద్‌లో సదస్సు ప్రారంభిస్తూ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 14: నానాటికీ పెరిగిపోతున్న నిరుద్యోగం, చారిత్రాలను ఉద్యోగం సమస్యలను తక్షణం చేపట్టి శీఘ్ర ఫలితాల నీయగల విధానాలను అవలంబించితేతప్ప, సుస్థిరతకు, ప్రజాస్వామ్య సుస్థిరతకు ముప్పు వీర్పడగలదని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడిచ్చట హెచ్చరించారు. జాతీయ ఉపాధి కల్పన విధానంపై సదస్సును ప్రారంభిస్తూ రాష్ట్రపతి పై రీతిగా అన్నారు. ఈ సదస్సును భారతీయ పరిపాలనా సిబ్బంది శిక్షణ కళాశాల, ఉస్మానియా యూనివర్శిటీ ఆర్థికశాస్త్రశాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్నవి. యూనివర్శిటీ క్యాంపస్‌లోని టాగూర్ ఆడిటోరియంలో, యీ సదస్సు ప్రారంభం అయింది.

నిరుద్యోగ సమస్య పట్టిష్టంగా పరిష్కరించుటకు మాత్రమేకాక, గ్రామీణప్రాంతాల పేదరికం నిర్మూలనకు కూడా విస్తీర్ణమైన వ్యవసాయ సహకార క్షేత్రాలు ఉపయోగపడగలవని రాష్ట్రపతి సూచించారు.

ఈ నిరుద్యోగ సమస్య పరిష్కారానికి వెలువడిన వివిధ నివేదికలలో చేయబడిన అనేక సూచనలు గురించి ప్రస్తావిస్తూ సమస్య పరిష్కారానికి సూచనలు కొరతలేదనీ,అవి అమలు చేయటంలో వైఫల్యం వలనే సమస్య పరిష్కారం లేకుండా పున్నదని రాష్ట్రపతి పేర్కొన్నారు.

సాధి కల్పన గురించి ఒక జాతీయ విధానం రూపొందించవలసిన అవసరకతను నొక్కిచెప్పుతూ వ్యవసాయం, లఘుపరిశ్రమల అభివృద్ధి చేయుటకు అధిక ప్రాధాన్యం యివ్వటం అవసరమని తాము భావిస్తున్నట్లు చెప్పారు.

విడి వ్యక్తులకు పట్టాలను జారీ చేసే విధానానికి వ్యతిరేకత తెల్పుతూముందుముందుజరిగే పట్టాలు సహకార వ్యవసాయ సంఘాలతో సభ్యులైన వారికి మాత్రమే జారీ చేయాలని రాష్ట్రపతి సూచించారు.

బహుళార్థసాధక సహకార క్షేత్రాలు నిరుద్యోగులకు ఉపాధి కల్పనలోను, వ్యవసాయోత్పత్తి పెంపుదలలోను ఉపయోగపడగలవని అన్నారు. ఆధునిక అభ్యుదయకర సాంకేతిక వ్యవసాయ విధానాలను అవలంబించే ఆర్థిక స్తోమతులేని విడి వ్యక్తులకు గనుక పట్టాలను ఇవ్వటం జరిగితే ఆ భూములను పెద్దవ్యాపారుల, భూస్వాముల చేతులలోకి పోవటం చాలా సందర్భాలలో జరిగిందని రాష్ట్రపతి వివరించారు.

భారతీవంటి దేశంలో చిన్నకమతాలు అభ్యుదయకర వ్యవసాయానికి ఉపయోగపడవనీ, అధిక ఉత్పత్తికి దోహదం కాదనీ, విస్తీర్ణమైన సహకార క్షేత్రాలవలనే పరిస్థితికి మెరుగు అవగలదనీ రాష్ట్రపతి ఉద్ఘాటించారు.

2 వేల ఎకరాలు అంతకుమించిన విశాలమైన క్షేత్రకాలనీలు ప్రయోజనకరమని చెపుతూ, భూ సంస్కరణల ఆనంతరం చేకూరే మిగులు భూములను భూదానంపలన లభించిన భూమిని, ప్రభుత్వ బంజరు భూములను ఉంటు సహకార క్షేత్ర కాలనీలుగా ఉపయోగించవచ్చునని ఆ కాలనీలలో విద్యావంతులైన నిరుద్యోగులకు వారికి వ్యవసాయ పరిస్థితులలోనూ వ్యవసాయ ఆధారమైన పరిశ్రమలలోనూ శిక్షణ యిచ్చిన ఆనంతరం, ఇవ్వ కల్పించ వచ్చునని రాష్ట్రపతి తెలియచెప్పారు.

మిగతా 1 వ పేజీలో

సంజీవరెడ్డిపై కరపత్రంలో వి. వి. గిరికి సంబంధం లేదు

రాష్ట్రపతి ఎన్నికవివాదంలో సుప్రీంకోర్టుతీర్పు

కరపత్రంవల్ల ఎన్నికఫలితం తారుమారైనట్టు ఋజువు కాలేదని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14

రాష్ట్రపతి ఎన్నిక సమయంలో శ్రీ సంజీవ రెడ్డికి వ్యతిరేకంగా తచ్చిన కరపత్రంతో గాని, దాని పంపిణీతో గాని శ్రీ వి. వి. గిరికి సంబంధం వున్నట్లు ఋజువు కాలేదని సుప్రీంకోర్టు నేడు మెజారిటీ తీర్పుతో ప్రకటించింది.

ఈ కరపత్రం పంపిణీతో సంబంధంకల వ్యక్తులకు శ్రీ గిరితో సంబంధంవున్నట్లు ఋజువు చేసే సాక్ష్యం ఏదీ లేనందుం, ఈ కరపత్రాన్ని ఎవరు పంపిపెట్టారన్న విషయం తెలుసుకోవడం అనవసరం, నిరుపయోగమైన సమస్య అని సుప్రీంకోర్టు తన తీర్పులో పేర్కొన్నది.

న్యాయమూర్తి శ్రీ సిక్రి సుప్రీంకోర్టు మెజారిటి తీర్పును నేడు ప్రకటించారు. ఈ తీర్పులో శ్రీ సిక్రితో న్యాయమూర్తి సెలాట్, న్యాయమూర్తి వైద్యలింగంలు ఏకీభవించారు.

ఈ కరపత్రం ప్రచురణ, పంపిణీ ఎన్నికల ఫలితాన్ని తారుమారుచేసే ప్రభావం కలిగించినట్టు వాదులు నిరూపించలేకపోయారని న్యాయమూర్తి శ్రీ సిక్రి తమ తీర్పులో పేర్కొన్నారు.

సాక్ష్యాలనుబట్టి, ఈ కరపత్రం ప్రభావం కొంతవున్నదని, కాని వోటర్లలో అధిక సంఖ్యాకులు ఈ కరపత్రం ప్రభావానికి గురికాక తమ పార్టీ అభీష్టానుసారం వారు చేశారన్న నిర్ణయానికి తాము వచ్చామని, శ్రీ సంజీవరెడ్డికంటె శ్రీ గిరికి పెద్ద మెజారిటి రాలేదని న్యాయమూర్తులు తమ తీర్పులో తెలిపారు.

శ్రీ దినేష్‌సింగ్ 1969 ఆగస్టు 10వ తేదీన లక్నో పండర్శించి, ఉత్తరప్రదేశ్ శాసనసభ్యులపై తన పలుకుబడి ఉపయోగించారా? లేదా? అన్న సమస్యపై ఆరోజున అప్పటి విదేశాంగమంత్రి దినేష్‌సింగ్ లక్నోలో లేరని సాక్ష్యాలద్వారా తాము సంతృప్తి చెందామని న్యాయమూర్తులు చెప్పారు.

ఎన్నికల ప్రచారసమయంలో సత్ప్రవర్తన, నిజాయితీ గల వ్యక్తిని ఎన్నుకోవాలని శ్రీ గిరి పదేపదే చెప్పారన్న ఆరోపణ ఋజువు కాలేదని న్యాయమూర్తులు అన్నారు. శ్రీ సంజీవరెడ్డి సత్ప్రవర్తన గల వ్యక్తి కాదని మర్మగర్భంగా శ్రీ గిరి అన్నట్టు వాదులు పేర్కొన్నారు.

శ్రీ రెడ్డిని కమక ఎన్నుకుంటే ముస్లిం సమాజం ప్రమాద పరిస్థితిలో పడగలదని కేంద్ర మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్, శ్రీ యూనస్ సలీంలు ముస్లిం వోటర్లను హెచ్చరించారన్న ఆరోపణ కూడా ఋజువు కాలేదని న్యాయమూర్తులు ప్రకటించారు.

శ్రీ గిరి ఎన్నిక అవకాశాలను మెరుగుపరచేందుకు శ్రీమతి గాంధి, ఇతర మంత్రులు తమ అధికారాలను దుర్వినియోగం చేశారన్న ఆరోపణ కూడా ఋజువు కాలేదని వారన్నారు. శ్రీ గిరి తన పలుకుబడికి లొంగని ఫిలానా వోటర్లను ఒప్పించవలసిందిగా మంత్రిని కోరినట్లుకూడా ఎలాంటి సాక్ష్యం లేదని న్యాయమూర్తులు తీర్పు చెప్పారు.

శ్రీ గిరి ఎన్నిక చెల్లనేరదని ప్రకటించడానికి ఎలాంటి ఆధారం లేదుకనుక పిటిషనర్లు పలుగురిలో ఎవరికీ లాభకర సంబంధమైన వెసులుబాటు లభించదని న్యాయమూర్తులు పేర్కొన్నారు. కరపత్రం పోస్టుద్వారా పంచబడి, పార్లమెంటు సెంట్రల్ హాలులో పంపిణీ అయినట్లు తాము సంతృప్తి చెందామని, పిటిషనర్ల రెండు ప్రధానమైన పిటిషన్లు దాఖలు చేయడంలో పిటిషనర్లు సమర్థనీయులని భావించినందున, వాదులు ప్రతిపాదులు ఎవరి ఖర్చులు వారుపెట్టుకోవాలని వే 11వ తేదీ ఉత్తర్వులో తాము ఆదేశించినట్టు న్యాయమూర్తులు చెప్పారు.

పెక్కుమంది సాక్షులు పూర్తి నిజాన్ని బయటపెట్టలేదని, ఈ సాక్షులు రాజకీయ ప్రయోజనాలకోసం నిజాన్ని కప్పిపుచ్చడం తమకు విచారం కలిగించిందని వారన్నారు.

న్యాయమూర్తి శ్రీ సిక్రి 155 పుటల తీర్పును చదవడానికి ఎక్కువసేపు పట్టినందున కోర్టుకు 15 నిమిషాలు ఆలస్యంగా

మిగతా 4 వ పేజీలో

అన్ని రకాల పత్తి ధరలు పెంపుదల

—కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14 : 1970—71లో అన్నిరకాల పత్తికి మద్దతు ధరలు నూటికి ఆయిదు వంతులు చొప్పున సమానంగా పెర్గుదలకు అవకాశమివ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

నేడీ విషయం పత్రికా ప్రకటన ద్వారా వివరణ జరిగింది. ఈ ధరల స్థాయి వివరణను బపులి పరిశ్రమ కమీషనర్ ప్రకటిస్తారు.

పాస్తా సమస్య క్రమమని అనుకున్నప్పటికీ వివాసప్రయోజనాలకు గొరిల్లాలు నిర్బంధించటాన్ని తీవ్రంగా ఖండించవలసివుంటుందని పాప్‌పాల్ విన్న స్పష్టంచేశారు.

రాజస్థాన్ ఉద్యోగుల సమ్మె విరమణ

జైపూర్, సెప్టెంబరు 14 : రాజస్థాన్ ప్రభుత్వోద్యోగులు 15 రోజుల ఆందోళన నేడు తాత్కాలికంగా విరమణ జరిగింది.

అరెస్టు అయిన సిబ్బంది విడుదలకు ఉత్తర్వులు జారీ చేశామనికూడా ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్‌సుఖాడియా విలేకరులకు చెప్పారు. ఉద్యోగులను శిక్షించడమనేది ఉండదనికూడా అన్నారు.

అరబ్ లను వదలిన పోరాట తీవ్ర చర్యలు

ఇజ్రేల్‌కు గెరిల్లాల గట్టి హెచ్చరిక

బీరుట్, సెప్టెంబరు 14 : ఆక్రమిత ప్రాంతాలలో 450 మంది అరబ్‌లను ఆదెమ్టు సేసినందుకు అతితీవ్ర ప్రతీకార చర్యలను తీసుకొనగలవని పాలస్తీనా విముక్తి ప్రజా సంస్థ నిన్న ఇజ్రేల్‌ను గట్టిగా హెచ్చరించింది.

ఇజ్రేల్ గైకొన్న యీ చర్య రాక్షస చర్యగా పాలస్తీనా సంస్థ ప్రతినిధి పేర్కొన్నారు.

ఈ చర్య గైకొన్న ఇజ్రేల్ దాన్ని ప్రోత్సహించిన యితర దేశాలపైన ప్రతీకారంగా తీవ్ర గట్టిచర్యలు తీసుకొన గలవని కూడా ఆయన హెచ్చరించారు.

తాము ఇప్పుడు సుమారు 50 మంది పాశ్చాత్య దేశీయులు, ఇజ్రేల్ దేశస్థులను బందీలుగా ఉంచినట్లు అరబ్ గెరిల్లాలు నేడు ప్రకటించారు. పలువై మందిని మాత్రమే బందీలుగా ఉంచినట్లు గెరిల్లాలు నిన్న ప్రకటించారు.

అమ్మాన్ విమానాశ్రయం అధికారులు మాత్రం యింకా 54 మంది జాడ తెలియలేదని ఉన్నదని పేర్కొన్నారు.

నిర్బంధింపబడిన ఎ. సి—10 విమాన ప్రయాణికులలోని 50 మందికి పైగా నేడు స్టేపుస్ నుండి లండన్ చేరుకున్నారు. వీరికి విమానాశ్రయంలో విదేశాంగ సహాయ మంత్రి జోసెఫ్ గాడ్బెర్ స్వాగతం ఇచ్చారు.

పశ్చిమ జర్మనీలోని సోషల్ డెమొక్రాట్ పార్టీ ప్రధాన కార్యదర్శి పంపిన ఒక లేఖ ప్రకారం పశ్చిమ జర్మనీలో నిర్బంధంలో గల పాలస్తీనా వారి విడుదల విషయం తగినంత స్పష్టంగాలేదు కాబట్టి తాము నిర్బంధించిన వారిలో జర్మనీలను విడిచిపెట్టబోవటం లేదని అరబ్ గెరిల్లాల ప్రతినిధి నిన్న అమ్మాన్‌లో పేర్కొన్నారు.

అరబ్ గెరిల్లాల అధీనంలో ఎంతమంది ప్రయాణికులు బందీలుగా ఉన్నారో స్పష్టంగా తెలియ రావటంలేదు.

ఖచ్చితంగా బందీల సంఖ్య ఎంత?

గెరిల్లాల అధీనంలో 38 మంది ప్రయాణికులు బందీలుగా ఉన్నట్లు అమ్మాన్‌లో అంచనా వేస్తున్నారు. అయితే ఈ సంఖ్య 50కి పైగా ఉండవచ్చునని లండన్ విమాన సంస్థల అంచనా. జెనీవాలోని అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ మాత్రం బందీలుగా ఉన్న ప్రయాణికుల సంఖ్య 403 కొంచెం అటు యిటు ఉండవచ్చునని పేర్కొంటున్నది.

గెరిల్లాల చర్యకు ప్రతిగా 450 మంది అరబ్‌ల నిర్బంధం

టెల్‌అవీవ్, సెప్టెంబరు 14 ఆక్రమిత ప్రాంతంలోకల 450 మంది స్త్రీలతో సహా 450 మందిని నిర్బంధించినట్లు ఇజ్రేల్ విన్న అధికారయుతంగా ప్రకటించింది జోర్డాన్‌లో గెరిల్లాల నిర్బంధించిన విమాన ప్రయాణీకులకుమారుగా వీరిని ప్రతిభువులుగా ఆట్టి పెడుతున్నట్లుగూడా ఇజ్రేల్ ప్రభుత్వ వర్గాలవారు పేర్కొన్నారు.

సైనిక ప్రతినిధి ప్రసంగిస్తూ యిప్పుడు నిర్బంధంలోకి తీసుకొనబడినవారు విమానాల మళ్ళింపు జరిపిన గెరిల్లాలపట్ల సానుభూతి కలవారనీ, కొందరు గెరిల్లాదళంలో సభ్యులనీ ప్రకటించారు.

నిర్బంధంలోకి తీసుకొనబడిన వారిలో యిద్దరు గెరిల్లా నాయకుడు జార్జి హబాష్ మేనమామలని ఆయన వెల్లడించారు

నిర్బంధితులను యిప్పు అధికారులు ప్రశ్నలు వేస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

గెరిల్లాలు నిర్బంధంలో ఆట్టిపెట్టబడిన వారందరినీ విడుదలచేసి తీరాలన్న శత్రువైన హెచ్చరికతో ఆరుగు అరబ్ ప్రముఖులను ఇజ్రేల్ అధికారులు జోర్డాన్‌కు పంపినట్లు తెలుస్తున్నది. ఈ ఆరుగురిలో గాజా మాజీ మేయర్ కూడా వున్నారట.

బ్రిటన్ విడుదలచేసిన గెరిల్లా యువతులైన లిలేవ్ మధ్య ఆశియా చేరగానే తమ నిర్బంధంలో వుంచిన బ్రిటిష్ పౌరులను విడుదల చేయగలమని పాలస్తీనా గెరిల్లా ఇచ్చినహామీపై బ్రిటన్‌లో అధికారులు ఎట్టి వ్యాఖ్యానం చేయటంలేదు.

వివిధ పాశ్చాత్య ప్రభుత్వాల ప్రతినిధులు బెర్న్‌లో సమావేశంజరుపుతున్నారని ఈ సమావేశంలో విమానాల మళ్ళింపునకు సంబంధించిన అన్ని అంశాలను చర్చిస్తున్నారని ప్రభుత్వ వర్గాలవారు అంటున్నారు.

గెరిల్లాలు నిర్బంధించిన పశ్చిమజర్మన్ విడుదలకై గెరిల్లాలు విధించిన షరతులను పరిశీలించవలసిందిగా పశ్చిమజర్మనీ బెర్న్ సమావేశాని కోరింది.

ఇందిరాగాంధి, బ్రహ్మానంద రెడ్డిగార్లను గద్దె దింపేవరకూ విశ్రమించబోము: శ్రీ సంజీవరెడ్డి హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

పెద్దాపురం, సెప్టెంబరు 14 : ఇందిరాగాంధి, బ్రహ్మానందరెడ్డి తమ స్వప్రయోజనాలకు, దేశాన్ని తాకట్టు పెట్టేస్థితికి వచ్చారని, వీరిని గద్దెదించే వరకు విశ్రమించ బోమని కాంగ్రెసు నాయకులు శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ చెప్పారు.

దేశంలో పాతకాంగ్రెసు, కొత్తకాంగ్రెసు అనేవిలేవని, బంగ్లాకాంగ్రెసు, జనకాంగ్రెసులు వలె ఇందిరా కాంగ్రెసు ఏర్పడిందని అన్నారు. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం పరిరక్షించడానికి తన జీవితంలో ఇప్పుడు అంతిమపోరాటం ప్రారంభించామని తమకెట్టి పదవులు అవసరం లేదని ప్రజాశ్రేయస్సు దృష్ట్యా ఈ నిర్ణయాన్ని తీసుకొన్నామని శ్రీ సంజీవరెడ్డి స్పష్టం చేశారు.

శ్రీ సంజీవరెడ్డికి పురపాలక సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ చల్లా రామారావు, శ్రీ ముప్పన చిన అంకయ్య, శ్రీ గెన్నె రాజారావు, శ్రీ బోడి సత్యచ్చయ్య, శ్రీ రాజా కప్పలబాబు, శ్రీ గోకిన చంద్రరావు ప్రభృతులు స్వాగతం చెప్పారు.

ఈ సభకు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పీసపాటి బసవరాజు అధ్యక్షత వహించారు.

బ్రిటిష్‌వాళ్లమండి స్వాతంత్ర్యం తెచ్చుకోవడం దేశాన్ని రక్షాకు అప్పగించడమేకాదని శ్రీ సంజీవరెడ్డి తమ ప్రసంగంలో వివరించారు. అధికారంలోనివారే కాంగ్రెసు శక్తి సంతంగా ఉన్నదని అన్నారు.

దేశానికి ప్రమాదం వచ్చినప్పుడు ఉద్యోగులను పదవులను శక్తవంతంగా అంటిపెట్టుకోవడం శోచనీయమని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

శ్రీ ప్రగడ కోటయ్య మాట్లాడుతూ చేనేత పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ఎట్టిలోన్లు ఇవ్వడంలేదని విమర్శించారు. దేశంలో పదికోట్లమంది పైగా ఈ వృత్తిపై ఆధారపడి బ్రతుకుతున్నారని, కావున మరమగ్గాలు ప్రవేశపెట్టడంవలన వీరి జీవనోపాధికి దెబ్బతగులగలదని ఆయన హెచ్చరించారు. ప్రజల మాట ప్రధానమని రక్షించలేని ప్రభుత్వం అధికారంలో ఉండే అర్హతలేదని ఆయన అన్నారు.

అఖిలభారతకాంగ్రెస్‌కార్యదర్శి శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఆంధ్రుల శేయస్సుకంటే శ్రీ బ్రహ్మానందరెడ్డికి ముఖ్యమంత్రి పదవిపై వ్యామోహం ఎక్కువగా ఉన్నదని ఆంధ్రులపై అన్యాయాలు, అక్రమాలుజరిగితే వాటివివారాలకు ఎట్టిచర్యలు తీసుకోలేదని విమర్శించారు. కేంద్రస్థాయిలో రాష్ట్రపతి ఉద్దేశ్యాలకు, ప్రభుత్వ ఉద్దేశ్యాలకు పొంతన లేదని ఆయన అన్నారు. పేద రైతులకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వం ప్రతిపాదించగా సహకార వ్యవసాయాన్ని రాష్ట్రపతి ప్రోత్సహిస్తున్నారని శ్రీ వెంకటసుబ్బయ్య వివరించారు.

అంతకుముందు సామర్లకోటలో జరిగిన

(మిగతా 2 వ పేజీలో

బాపట్ల వ్యవసాయ కళాశాల

నిరవధికంగా మూసివేత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 14 : బాపట్లలోని వ్యవసాయ కళాశాలను, విద్యార్థుల దౌర్జన్య కాండ సంభవం కాగలదన్న అనుమానంతో, వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారులు నిరవధికంగా మూసివేశారు.

హాస్టలును ఖాళీ చేయించటం విశ్వవిద్యాలయ ప్రతినిధి ఒకరు చెప్పారు.

పోస్టు గ్రాడ్యుయేట్ తరగతులు ప్రారంభించాలని, రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ కళాశాలలో అల్పసంఖ్యాక వర్గాల విద్యార్థులను కొట్టి, వారి సామానులను ధ్వంసం చేసిన అధిక సంఖ్యాకవర్గ విద్యార్థులపై తగిన చర్య తీసుకోవాలని కోరుతూ గత రెండు రోజులుగా బాపట్ల విద్యార్థులు సమ్మె చేస్తున్నారు.

గత శుక్రవారం విశ్వవిద్యాలయానికి చెందిన ఒక వ్యానును విద్యార్థులు తగులబెట్టారని, ఊరేగింపు జరిపారని, ఒక రైలును ఆపారని పి.టి.ఐ. విలేకరి వ్రాస్తున్నాడు. బాపట్లలో ఊరేగింపులు, సభలు నిషేధిస్తూ పోలీసులు ఉత్తర్వు జారీ చేశారు. సాయుధ పోలీసు కాపలా ఉందని కూడా పోలీసువర్గాలు చెబుతున్నవి.

రాజ్యసభ : నవంబరు 9 నుంచి సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14 : రాజ్యసభ శీతాకాల సమావేశాలు నవంబరు 9 నుంచి ప్రారంభం కాగలవని నేడు అధికార ప్రకటన జరిగింది. ప్రస్తుత కార్యక్రమం ప్రకారం డిసెంబరు 18 వరకు ఈ సమావేశాలు జరుగుతాయి.

విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్
ఇంజనీరింగ్ డిపార్టుమెంటు
టెండరు నోటీసు

ఆ శాఖ కాలనీకి వాటర్ సప్లయి అభివృద్ధి పనులు [ఈ పనిలో ఒక లక్ష గాలనుల కపాసిటీగల కవర్ హెడ్ ఆర్. సి. సి. స్టోరేజ్, 25000 గాలనుల కపాసిటీగల పాక్షికంగా భూమిలోపల వుండు ట్యాంక్, పంప్ మరియు పంపు హౌస్" నిర్మాణము చేయునవి.] రు. 1,90,105 యిస్టిమేటు విలువ గల పనికి అనుభవంగల కంట్రాక్టర్లు నుండి సీలువేసిన టెండర్లు నిర్ణీత ఫారములో చీఫ్ ఇంజనీర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ వారికి 7-10-70 తేదీ మధ్య 3 గంటలవరకు అందుకొనబడి అదే రోజు మధ్య 3-05 గంటలకు తరువాత టెండర్ కమిటి వారిచే, హాజరైన టెండరర్ల సమక్షమున చదరు టెండర్లు తెరువబడును.

2. టెండరు ఫారముల మరియు స్పెసిఫికేషనులు వగైరా కావలసినవారు ఆఫీసు పనిచేయు ఏ దినమునందైనను టెండరు సెట్టు ఒకటికి రు. 35/- (ముప్పై) అయిదు రూపాయలు మాత్రం (స్టాంపులు అరీదుతోసహా) పంపుచు పైనాన్షియల్ అడ్వైజర్ & చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ (రెవెన్యూ-రిటర్నింగ్ సెక్షన్)వారికి వ్రాసి పంపవలెను. పైనాన్షియల్ అడ్వయిజర్ & చీఫ్ అకౌంట్స్ ఆఫీసరునుండి పొందిన రశీదును టెండరుఫారముల వగైరాకొరకు పంపు దరఖాస్తుతోపాటు జతపరచి చీఫ్ ఇంజనీరు, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ వారికి దాఖలు చేయవలెను. దరఖాస్తు అందు స్పష్టంగా [i] డబ్బు డిపాజిటు చేసి యున్న పని పేరు, [ii] టెండరు పెట్టనలిచిన కంట్రాక్టరు పేరు [iii] కంట్రాక్టరు అడ్రసు వ్రాయవలెను.

3. టెండరు ఫారముల ఖరీదును మరియు దాన్ద్వారా పంపువారు తమకు ఏ పని యొక్క టెండరు ఫారములు కావలసినది స్పష్టంగా ఎం.ఒ. కూపనులో తెలుపవలెను. అట్లు చేయకున్నచో, టెండరు ఫారములు పంపకపోవచ్చును. అందుకై పోర్ట్ ట్రస్ట్ యెట్టి బాధ్యత వహించరు.

4. టెండరుదారు గడచిన మూడు ఏండ్ల లోగా ఇటువంటి పనులు రు. 1,90,000 విలువకు తక్కువ లేకుండా చేసినట్లు తగిన ఋజువును టెండరు ఫారముకొరకు పంపు దరఖాస్తుతోపాటు జతపర్చి పంపవలయును. అట్లు జతపరచి పంపని యెడల టెండరు ఫారములు జారీ చేయబడవు. మరియు డబ్బు వాపసు చేయబడదు.

5. పైన వివరించిన నిబంధనలు పూర్తి పాటించి యే కారణములేలుపక యే దరఖాస్తు తిరుగుమాని టెండరు ఫారములు జారీచేయుక విత్తాదల చేయు అధికారమును చీఫ్ ఇంజనీరు రిజర్వు చేసికొనియున్నారు.

6. ఒక లక్ష గాలనుల ఆర్. సి. సి. ఓవర్ హెడ్ ట్యాంకునకు లోతర రకముతో వడిశెల మలుకూడ కోరబడుచున్నది.

జి. యస్. రామయ్య,
చీఫ్ ఇంజనీరు,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ఫిషరీస్ విభాగ టెండరు నోటీసు
No. 292/T.S./Tender/70-17

పని: పాల్సు ఇంజనీరింగ్ డిపార్టుమెంటు నందు రిజిస్టరైన కంట్రాక్టర్ల నుండియు సరియగు పేరుగల ఫారములనుండియు సీలువేసిన టెండర్లు ది సూపరింటెండింగ్ ఇంజనీరు, బూరత్ వాటర్ సప్లయి [R.C.W.] డివిజన్, హౌస్ నెం: 3-6-107, సైదాబాద్ రోడ్, హైదరాబాద్-29 అనే అడ్రసుకే వారిచే 26-9-70 తేదీ సా. 4 గంటల వరకు దాఖలు చేయ గోరబడుచున్నవి

టెండర్లు అదే దినము సా. 4-30 గం. టకు గంటలకు తెరువబడును.

1. పనిచేయు బడేవల్లి వాటర్ సప్లయి స్కీమునకు సంబంధించి, 300 మి.మీ. [12"] లు మ్మ 225 మి. మీ. [9"] లు మ్మ 150 మి మీ. [6"] లు మ్మ ఆర్. సి. సి -2 క్లాస్ డిస్ట్రిబ్యూషన్ పైపులు సప్లయిచేయుట, వేయుట, జంటించుట, మరియు పరీక్షించుట మరియు తుందుకు సంబంధించిన మట్టి త్రవ్వకపు పనులు, గోతులను పూడ్చుట వగైరా పనులు పూర్తి చేయుట.

2] కంట్రాక్టు స్వభావం: 31 [లంప్‌సమ్]
3] పని పూర్తి కావలసిన కాలం: 6 నెలలు.
4] ఆమ్మకపు పన్నుతో టెండరుదాకుమెంట్లు సెట్టు ఖరీదు రు. 25-75
5] టెండరు డాకుమెంట్లు ఆమ్మకమునకు లభించగల తేదీ 10-9-70 మొదలు
6] టెండరు డాకుమెంట్లకై దరఖాస్తు-ఖరీదుతో సహా అందుకొనబడు ఆఖరు తేదీ : 24-9-70.
7] టెండర్లు అందుకొనుటకు ఆఖరు తేదీ: 26-9-70.
8] ఎర్నెస్టు డిపాజిట్ మొత్తం: రు. 2500

టెండరు డాకుమెంట్లు ఖరీదు ప్రభుత్వ ఖజానాలో, సబ్-ట్రెజరీలో లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌నందు యీ క్రింది ఖాతాకు జమ కట్టవలెను.

"యు"-రెమిటెన్సెస్-III అండర్ రెమిటెన్సెస్ అడ్జస్టబుల్ కై పి.డబ్ల్యు. డి. ఆఫీసర్, ఇన్ ఫేవర్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఆర్. డబ్ల్యు. ఎస్. & పి. డబ్ల్యు. [డివిజన్, హైదరాబాద్"

ఈ టెండరు నామా, దరఖాస్తు జతపర్చి, యీ క్రింది సంతకముదారునకు తేది 24-9-70నాటికి ఒక అంకం ముందుగా చేరునట్లు పంపవలెను. సియార్డర్లు సరియగు రూపుల అంగీకరింపబడవు.

టెండరు డాకుమెంట్లు, సూపరింటెండింగ్ ఇంజనీరు, బూరత్ వాటర్ సప్లయి RCW] సర్కిల్, హిమాయత్ నగర్, హైదరాబాద్-29 వారి నుండి పైలో అందవచ్చును.

కృష్ణారావు సరళం.
సూపరింటెండింగ్ ఇంజనీర్.
ఆర్.డబ్ల్యు.ఎస్. సర్కిల్, సర్కిల్,
హైదరాబాద్-29 (ఎ.పి.)

ఆంధ్ర సచిత్ర వారపత్రికకు చందాలు

హోమియోపతి

హోమియోపతి వైద్యము పోస్టుద్వారా నేర్పబడును. పిమ్మట ఉన్నతమైన M.D.H. Diploma యివ్వబడును. మంచి భవిష్యత్తు కలదు. ఉచిత ప్రాస్పెక్టసుకై వెంటనే దరఖాస్తు చేయండి. Premier HomeopathicMedicalCollege 184, Sector 19-A, Chandigarh. భారతదేశంలో మిక్కిలి పెద్ద కళాశాల.

కోనంకి గ్రామ పంచాయితి టెండరు నోటీసు

ఒంగోలు జిల్లా, అద్దంకి తాలూకా కోనంకి గ్రామ పంచాయితీ పరిధిలో ఈ దిగువ తెలియచేసిన రోడ్డు పనులకుగాను తేది 22-9-70న సాయంత్రం గం. 2 లకు కోనంకి గ్రామపంచాయితి కార్యాలయములో (గ్రామ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే సీలు వేసిన టెండర్లు తీసుకొనబడి అదే రోజు సాయంత్రం గం. 2-30లకు సదరు టెండరులు టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరుదారు రు.5% డిపాజిట్టు చెల్లించి రసీదు పొందవలెను. మిగతా వివరములు ఈ ఆఫీసు పని చేయు కాలంలో తెలిసికొనవచ్చును.

వివరము: కోనంకి గ్రామపంచాయితీపరిధిలోని 3 రోడ్లకు గ్రావెలు వేయుట.
ఎస్టిమేటు మొత్తము : రు. 2,200/-
ధరావత్తు : రు. 110/-

(సం.) యస్. నరసింహారావు,
గ్రామ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
గ్రామపంచాయితీ, కోనంకి.

దేవరపల్లి గ్రామపంచాయితి టెండరు నోటీసు

Roo No. 37/70 Dt. 12 9-1970

కొవ్వూరు తాలూకా దేవరపల్లి పంచాయితీకి యీ దిగువ మదర్హరించిన సామాన్లు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు 24-9-1970 తేదీ మధ్యాహ్నము 2 గంటలు వరకు పంచాయితి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచేతగాని, వారిచే అధికారము పొందబడిన వారిచేగాని తీసుకొనబడును. సదరు టెండర్లు అదేరోజున 2-30 గం టలకు హాజరయిన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

1. [illegible] — 1 సేరు కర్రతో (3'-[illegible]" × 2'-6")
2. ఇనుప మడత కుర్చీలు — 10 (Folding Iron Chairs)
3. ఇనుప బీరువా — 1. ఒకలాకరుతో (6'-[illegible]" × 2'-6" × 1'-6")

డిపాజిట్టు:—రు. 25/-

(సం.) బి. రామమోహనరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

విల్లు కేసు నెం. 2 of 1910

కృష్ణాజిల్లా, గుడివాడ తాలూకా గుడివాడ గ్రామ కావురస్తులు అడుసుమిల్లి వెంకటరాయులుగారి కుమారుడు డాక్టరు అడుసుమిల్లి నారాయణరావు, యం. బి. బి. ఎస్ గారు తన తాలూకు యావత్తు ఆస్తులు అనగా తన హాస్పిటల్ యొక్క పరికరములు అన్నియు తన పెద్దకుమార్తె చల్లా ప్రభావతికి వారాదాతకి వెంకటలక్ష్మి సి సెడ్యూలు దాఖలా ఆస్తి గుడివాడ 1 వ వార్డులోని 840 చ. గజముల స్థలమునందు అందులో భవనములు సహా వారిభార్యఅయిన మిల్లి ధనకోటి సౌభాగ్యకరం తన జీవిత కాలం అనుభవించిన తదనంతరం తన మనుమడు తిప్పేనని వెంకటరాయులుకు సంపూర్ణ హక్కులతో చెందులగునట్లు ఏ సెడ్యూలు దాఖలా గుడివాడ గ్రామం తాలూకు యు. 0.16 సెంట్లు జీరో వల్లం భూమి తన మనుమడు తిప్పేనని వెంకట రాయులుకు చెందుటకున్నూ బి సెడ్యూలు దాఖలా గుడివాడ గ్రామం తాలూకు యు 0.16 సెంట్లు తన కుటుంబమునకు శ్మశాన వాటిక క్రింద నున్నూ డి సెడ్యూలు దాఖలా గుడివాడ మునిసిపాలిటీ 13వ వార్డులోని 400 గజముల స్థలమును తిప్పేని కిజాబీరావుగారి భార్య లాక్ష్మీలతకు రు. 4000 లకు విక్రయించి క్రయ ప్రతిఫలమును తీసుకుని ఆమెకు సదరు స్థలమును స్వాధీన పరచిన పట్టున్నూ సదరు విక్రయ దస్తావేజును వ్రాసి యిచ్చుటకున్నూ మొదలగు అంశములు గల దావా 10-6-1970 న దాఖలు చేయబడినది. ఈ దావా 4-8-1970న తేదీన వ్రాసి యిచ్చి ది 4-8-1970న వినిపోయినదని చెప్పుచు తిప్పేని లావణ్యలత తరఫున తన మైనరు కుమారుడు వెంకటరాయులు తరఫున గార్డియనుగాను సదరు పిల్లి రిజిష్టరు నిమిత్తము ఈ ఆఫీసులో 1-9-70 తేదీన దాఖలు చేసియున్నారు సదరు విలునామా ఉత్పత్తి విషయమై ఈ ఆఫీసులో ఈ నోటీసు దినపత్రికలో ప్రచురణ జరిపిన 20 దినముల తరువాత 1908 సంవత్సరం ఇండియన్ రిజిస్ట్రేషన్ అక్టు రూలు 71 ప్రకారం విచారణ జరుపబడును. విలునామా రిజిస్ట్రేషన్ ఆక్షేపించు వారు వారి ఆక్షేపణలు ఈ ఆఫీసులో 10 దినములు ముందుగా తెలుపుచూ సాక్ష్యులకు సమన్లు పంపుటకు ప్రాసెసు బత్తా చెల్లించిన యెడల నోటీసులు జారీ చేయబడును.

పి. బాలసుబ్రహ్మణ్యం.
సబ్ రిజిస్ట్రారు,
(ప్రా. జిల్లా రిజిస్ట్రారు,)
పశ్చిమ గోదావరి జిల్లా, గుడివాడ, 9-9-70

సామర్లకోటసమితి స్థాయీసంఘముల ఎన్నికలు

కాకినాడ, సెప్టెంబరు 14 : స్థాయీ సంఘముల ఎన్నికలు,

1 వ స్థాయీ సంఘము:—
శ్రీయుతులు బావిశెట్టి సూర్యారావు, అడబాల సత్యనారాయణమూర్తి, ముమ్మిడి సుబ్బారావు, యార్లగడ్డ తమ్మయ్యచౌదరి, వీరంరెడ్డి చినపరిరాజు, వెన్నా వీరరాసులు.

2వ స్థాయీ సంఘము:—
శ్రీయుతులు జయ్యన వెంకటరావు, కొండేపూడి పిఠ్ఠరాజు, కాళ్ల పీఠ్ఠరాజు, పండు సాక రామారావు, మోరంపూడి సీతారామయ్య, కొండపల్లి కృష్ణమూర్తి,

3వ స్థాయీ సంఘము:—
శ్రీయుతులు గుర్లిపల్లి రాములు, దాట్ల సుందరరామరాజు, మిరాసాల చిన్నయ్య, కోలగిరి వెంకటరావు, అనుచూరి రామకృష్ణ, శ్రీమతి కొండపల్లి, బాపయ్యమ్మ,

4వ స్థాయీ సంఘము:—
శ్రీమతి పెంకే దురగమ్మ, శ్రీమతి తిలిరి పెట్టి వారాయణమ్మ, శ్రీ గరికపాటిమ్మోరు శ్రీడిటా రామారావు, శ్రీమతి కాకర్ల పరమేశ్వరమ్మ, శ్రీమతి కొండపల్లి బాపయమ్మ.

5వ స్థాయీ సంఘము:—
శ్రీయుతులు రాయుడు కృష్ణమూర్తి, కర్రి సుందరరావు, పిల్లి పరసింహమూర్తి, రుద్ర నాగరామన్నదొర, జంగంసుబ్బయ్య, శివకోటి వేణుకయ్య,

6వ స్థాయీ సంఘము:—
శ్రీయుతులు నాగనబోయిన కామయ్య, కొండపల్లి బాపిరాజు, ముత్యాల చిన్నారావు, ముమ్మిడి వెంకటరత్నం, కాటికంపూడి బలరామమూర్తి, పినపల్లి రామచంద్రరావు.

7వ స్థాయీ సంఘము:—
శ్రీయుతులు గోలి రామారావు, అబ్బూరి వెంకట సూర్య సత్యనారాయణరాజు, పంచకర్ల చిట్టబ్బాయి అనే అమ్మిరాజు, వెలికాని వెంకటరావు, రెడ్డి సుబ్బారావు, నల్లిమిల్లి వెంకటరెడ్డి.

—:o:—

డా. రాజారావు సప్తమ వర్ధంతి

రాజమండ్రి, సెప్టెంబరు 14: డాక్టర్ గరికపాటి రాజారావుగారి సప్తమ వర్ధంతి 8 వ తేదీ సాయంకాలం టవున్ హాలు కళామందిరంలో పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ పోతుల వీరభద్రరావుగారి అధ్యక్షతన శ్రీ వీరేశలింగం సాంస్కృతికసమితిఆధ్వర్యమునజరిగినది.

శ్రీ కొట్టాపు లక్ష్మణస్వామి (సమితి కార్యదర్శి) స్వాగతం చెప్పారు.

శ్రీ పోతుల వీరభద్రరావు తమ అధ్యక్షోపన్యాసంలో డా. రాజారావు డాక్టరుగానేకాక నటుడుగా, కళాధారకుడుగా ఉత్తమదర్శకుడుగా కళ కోసమే ఆయన జీవితం అంకితం చేశారు. డా. రాజారావు సాంఘిక నాటకాలలో నటీనటులకు క్షణ విచ్చుటకు ఒక పాఠశాలను కూడా స్థాపించారని ఆయన పట్టణ పురపాలక సంఘ సభ్యుడుగా కూడ ప్రజాసేవ చేశారని కళను ఉన్నత స్థాయికి తీసుకురావడమే ధ్యేయంగా కృషి సల్పారని ఆట్టి ఉత్తమ నటుడుని మనం కోల్పోయామని అన్నారు.

శ్రీ డి. పురుషోత్తమరావు (నగర పాలక అధికారి) డా.రాజారావు సంస్మరణ సంచికను ఆవిష్కరించారు.

శ్రీయుతులు రమణం శ్రీరాములు, నార్ల కేదారేశ్వరుడు పి. బి. వీరవారి ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ కొట్టాపు లక్ష్మణస్వామి కార్యదర్శి నివేదిక సమర్పించిన అనంతరం సందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

—:o:—

గొట్టిముక్కల సుబ్బరాజు మృతి

కాకినాడ, సెప్టెంబరు 14 : కొత్తపేట సమితిలోని ఈతకోట పంచాయితీ అధ్యక్షుడు శ్రీ గొట్టిముక్కల సుబ్బరాజు నిన్న రాత్రి ఈతముక్కలలో అకస్మికంగా చనిపోయారు. ఈయన గత రెండు రోజులు శ్రీ సంజీవరెడ్డి పర్యటనలో పాల్గొన్నారు.

శ్రీ సుబ్బరాజు సరళవర్తి పంస్థా కాంగ్రెస్ కార్యకర్తలకు దిగ్భ్రమ కలిగించింది. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. వి. ఎస్. సుబ్బరాజు (ఎం. ఎల్. ఎ) ఉల్పాపంతరజైన ఈ కార్యకర్త మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ సానుభూతి సందేశం పంపారు.

EDUCATIONAL

Account Test (Andhra Pradesh) Special & Departmental Tests, Postal Tuition Offered-Previous Years' Questions/Answers Also Available. Prospectus Free. Apply: Account Test Institute, Egmore; Madras-8.

మిషనరీ

మంచి అవకాశములు: బ్యాంకులు, ప్రభుత్వములు మరియు యితర ఆధారములనుండి వర్క్‌షాపు, సామిల్లులు, ప్రింటింగు మిషనులు పొందుటకు ఋణములు యేర్పాటు చేయబడును. వెంటనే మాతో సంప్రదించండి. Modi Agency, 28/F/8, Post office Street, Madras-1.

దౌర్జన్య చర్యలనుఅరచకన్ని ప్రభుత్వంఏమాత్రంసహించదు

భారత ప్రధాని శ్రీమతి గాంధి హెచ్చరిక

త్రిచూర్, సెప్టెంబరు 14: దేశాన్ని అల్లకల్లోలం పాలు చేసే దవుర్జన్య చర్యలు, అరాచకాన్ని ప్రభుత్వం ఎంతమాత్రం సహించదు అని ప్రధానమంత్రి శ్రీమతి కందిరా గాంధి ఇక్కడ ఒక ఎన్నికల సభలో హెచ్చరించారు.

ఈ హింసా, దౌర్జన్య విధానాలు పేద ప్రజలకు— కార్మికులుగానివ్వండి, కర్షకులు గానివ్వండి— ఏ మాత్రం తోడ్పడజాలవని, పైపెచ్చు, దేశ పురోభివృద్ధిని కుంటిపరచి ప్రజల సమస్యలను మరింత ఎక్కువ చేస్తాయని ఆమె స్పష్టం చేశారు.

తామెవరినో పదవీచ్యుతుల్ని చేయగలమని, ప్రజలను చంపగలమని ఆ విధంగా అడ్డదారిని లభివృద్ధి సాధించగలమని మార్క్సిస్టులు అనుకుంటున్నారని కాని ఇది సరైన అడ్డదారి కాదని, ఈ దారి వల్ల ప్రజలు అనేక కష్టనష్టాల పాలవుతారని సారిత్రకమికంగా దేశం తెబ్బతినిపోతుందని అనుభవం దృష్ట్యా మనం తెలుసుకున్నాం. ఒడిసా బెంగాల్‌లో ఈ దృష్టాంతం మనకు కన్పించింది. ఒకచిన్న వర్గం అనుసరించే విధానాల వల్ల మొత్తం రాష్ట్ర ప్రజలు యాతనలకు లోనైనారు. పశ్చిమ బెంగాల్‌లో అభివృద్ధి కార్యక్రమాలు కుంటువడ్డాయి. ప్రజలు హామూలుగా జీవితం గడవగల స్థితి లేకుండా పోతుంది. ప్రజలకు అన్నిరకాల కష్టాలు ఎదురైనాయి;; అని ప్రధాని వివరించారు.

మత తత్వాన్ని ప్రోత్సహించే ప్రధాన మంత్రి చర్యలు

కాంగ్రెస్‌నాయకుడు మొరార్జీ హెచ్చరిక

కొట్టాయం, సెప్టెంబర్ 14 : ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ముస్లింలీగ్‌ను సమర్థించడంద్వారా మతతత్వాన్ని ప్రోత్సహిస్తున్నదని సంస్థా కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ విమర్శించారు.

శ్రీ మొరార్జీ ఇక్కడొక సభలో మాట్లాడుతూ, ముస్లింలీగ్ మత సంస్థ అని, ముస్లింలీగ్ లేకపోయినట్లయితే దేశ విభజన జరిగివుండేదికాదని అన్నారు. ప్రధాన మంత్రి మద్దతు కారణంగానే ఉత్తర ప్రదేశ్‌లోనూ, బీహార్‌లోనూ, ఇతర చోట్ల ముస్లింలీగ్ బాగా ప్రచారంలోకి వస్తున్నదని, సర్వత్రా మతతత్వం వ్యాపిస్తున్నదని ఆయన అన్నారు.

ప్రత్యేక నియోజకవర్గం ఏర్పాటుచేసుకోరి తర్వాత మంత్రిపదవి దేశవిభజనను కోరాలన్నది ముస్లింలీగ్ ఉద్దేశమని ఆయన అన్నారు.

ఏ మతాన్ని అవలంబించినా, వారు మొదట భారతీయులన్న దోరణిలో వ్యవహరించాలని, సమైక్యంలో కలిసి జీవించాలని, ముస్లింలు ఎవరూ భారత్‌మంచి పాకిస్తాన్‌కు వెళ్లక పోవడం భారత్‌కు గర్వకారణమని శ్రీ దేశాయ్ అన్నారు.

తమ పార్టీ మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీతో చేతులు కలుపుతోందన్న ఆరోపణను శ్రీ మొరార్జీ ఖండించారు.

మితవాద కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టు పార్టీ సమ్మిళితానికి మధ్య ఎలాంటి తేడా లేదని, వ్యక్తిగత కారణాల దృష్ట్యానే వారిలో వారు కలహించుకుంటున్నారని ఆయన అన్నారు. అంటే వ్యక్తి స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం విషయం వచ్చేటప్పటికి, దేశంలో కమ్యూనిస్టు విధానం రాజ్యాంగాన్ని ధ్వంసం చేసేందుకు ప్రభుత్వంలోకి చొరబడాలని వారు కోరుతున్నారని శ్రీ దేశాయ్ అన్నారు.

మితవాదకమ్యూనిస్టుపార్టీముస్లింలీగ్‌లను బలపరుస్తున్నే ఇండికేట్ కాంగ్రెస్ ప్రచారాలకు (ప్రజలు మోసపోరాదని, ఇండికేట్ కాంగ్రెసు తిరుగుబాటుదారుల పార్టీ అని శ్రీ దేశాయ్ హెచ్చరించారు.

మాజీ సంస్థానాధిపుల భరణాల రద్దు, కేరళ ఎన్నికల దృష్ట్యా రబ్బరు ధర పెరగడం ఇది అంతా ప్రదాని ఎన్నికల ఎత్తుగడగా ఆయన పేర్కొంటూ. (ప్రజలు పిటికి మోసపోరన్న విశ్వాసం తనకు కలదన్నారు.

—:o:—

షెడ్యూల్డు కులాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు

ఉచిత పంపిణీ నిమిత్తం రు 8 లక్షలు మంజూరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 14 : షెడ్యూల్డు తరగులు షెడ్యూల్డు కులాలు, వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు పంపిణీ చేసేందుకుగాను పాఠ్య పుస్తకాలు కొనుటకు, రాష్ట్రప్రభుత్వం, రు. 8 లక్షలు మంజూరు చేసిందనీ, ఈ పుస్తకాలు, 1 నుంచి 8వ తరగతి వరకు వివిధ తరగతులలో చదువుతున్న పై వర్గాల విద్యార్థులకు పంపిణీ చేయబడతాయనీ, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ డి. పెరుమాళ్లు ఈ నెల 11వ తేదీన మాజీపీడులో తెలియజేశారు.

పోతిరెడ్డిపల్లికి చెందిన 28 మంది హరిజనులకు మంత్రి పట్టాలను పంపిణీ చేశారు. పోతిరెడ్డిపల్లిలోని హరిజన కుటుంబాలకు 30 ఎకరాల సాగుకు పనికి రాని భూమి కేటాయించబడింది.

మాజీ మంత్రి శ్రీ ఎం.ఆర్. అప్పారావు సభకు అధ్యక్షత వహించారు.

కేంద్రమంత్రి శ్రీ శుక్లా

హైదరాబాద్, సెప్టెంబరు 14 : కేంద్ర ఆర్థిక శాఖ రివెన్యూ—వ్యయం శాఖ మంత్రి శ్రీ విద్యాచరణ్‌శుక్ల 15వ తేదీన బొంబాయి నుంచి ఇక్కడికి వచ్చి 16 వ తేదీన విమానంలో న్యూఢిల్లీ వెళతారు.

సంజీవరెడ్డి హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

సభకు పట్టణకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పలవాట వేణుగోపాలకృష్ణ అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ ఎం. సూర్యనారాయణ స్వాగతం చెప్పారు.

పి. సి. సి. కార్యదర్శి శ్రీ జి. సి. కొండయ్య మాట్లాడుతూ సర్కారీ కాంగ్రెసుకు ప్రజల అండ లేదని, వారిని అధికారులే నెత్రవేసుకుంటున్నారనిఅన్నారు. అధికారులే ఉన్న వాళ్లను రక్షించడానికి రాజ్యాంగాన్ని వదులుకోబోమని, మంత్రులకు భయపడి దేశాన్ని వదులుకోబోమని ఆయన అన్నారు.

రాజేంద్రనగర్ వ్యవసాయకళాశాలలో ఆంధ్ర విద్యార్థులపై జరిగిన అత్యాచారాలను ఆయన నిరసించారు.

రాజకీయ జూదంతో పదవులలో వున్నవారు పైనుంచి క్రిందివరకు వక్రమార్గాల ద్వారా పదవులు నిలుపుకొంటున్నారని ఆయనఅన్నారు.

శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ బెదిరింపులకు, దబాయింపులకు ప్రభుత్వం లొంగిపోతోందని అన్నారు. ఇటువంటి పాలకులను తొలగించి సురాజ్యం ఏర్పాటు జేసుకోవాలని ఆయన అన్నారు. ఈసందర్భంలో ప్రజలు అప్రమత్తులై మెలగాలని ఆయన అన్నారు. అహంకారులను గద్దెలొలగించకపోతే దేశానికి ప్రమాదకరం అన్నారు.

ఇది ఇలా వుండగా కాంగ్రెస్ (కిన్నాస్) తన దేశంలో వజ్రపు గనుల త్రవ్వకం అవకాశాలను గురించి పరిశీలించగలరా అని భారత దేశాన్ని అడిగినట్లు తెలిసింది.

కాంగో నుంచి దిగుమతి చేసుకొనే వజ్రాలను భారతదేశంలో రిజిస్టరు పొందిన ఎగుమతి వ్యాపారస్థులకు విక్రయించడం జరుగుతుందని, వారు ఆ వజ్రాలు పాసబట్టి పాలిష్ చేసి ఇతర దేశాలకు ఎగుమతి చేస్తారని భగవాన్‌సింగ్ అన్నారు.

భారతదేశం ఏటా రు. 20 కోట్ల విలువ చేసే వజ్రాలను దిగుమతి చేసుకొని రు. 30 కోట్ల విలువచేసే వజ్రాలను ఎగుమతి చేస్తుంది.

ఆఫ్రికన్ వజ్రాలు : భారత్ కొనుగోలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14—ఆఫ్రికాలో వజ్రాలు ఉత్పత్తి చేసే వారినుంచి భారతదేశం మొట్టమొదటిసారిగా వజ్రాలు కొన్నది.

ఘనాలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వజ్రాల విక్రయంలో భారత ప్రభుత్వం జాతీయ ఖనిజ అభివృద్ధి మండలి కోటి రూపాయల విలువ చేసే వజ్రాలు కొన్నది.

పైపెచ్చు గల కొనుగోలుదారుగా భారత దేశాన్ని ఇప్పుడు గుర్తించడం జరిగింది గనుక మూడు నెలల కొకసారి జరిగే వజ్రాల వేలంలో ఒక భారతదేశం కూడా పాల్గొనవచ్చు, ఒక రకం ఇంత పెద్ద మొత్తంలో భారతదేశం వజ్రాలు కొనడం ఇదే మొదలు. ఈ కొనుగోలు ఫలితంగా భారత్ ఘనాల మధ్య వ్యాపారం ప్రయోజనకారి అయ్యేందుకు తగిన ప్రాతిపదిక ఏర్పడగలని కార్పొరేషన్ చైర్మన్ భగవాన్‌సింగ్ అన్నారు.

అంతే కాక ఆఫ్రికన్ దేశాలలో వజ్రపు గనుల త్రవ్వకం నిర్వహణ మొదలైన వాటిల్లో సమిష్టి ప్రయత్నానికి అవకాశాలు కూడా ఏర్పడగలవని ఆయన అన్నారు.

ఇది ఇలా వుండగా కాంగో (కిన్షాసా) తన దేశంలో వజ్రపు గనుల త్రవ్వకం అవకాశాలను గురించి పరిశీలించగలరా అని భారత దేశాన్ని అడిగినట్లు తెలిసింది.

కాంగో నుంచి దిగుమతి చేసుకొనే వజ్రాలను భారతదేశంలో రిజిస్టరు పొందిన ఎగుమతి వ్యాపారస్థులకు విక్రయించడం జరుగుతుందని, వారు ఆ వజ్రాలు పాసబట్టి పాలిష్ చేసి ఇతర దేశాలకు ఎగుమతి చేస్తారని భగవాన్‌సింగ్ అన్నారు.

భారతదేశం ఏటా రు. 20 కోట్ల విలువ చేసే వజ్రాలను దిగుమతి చేసుకొని రు. 30 కోట్ల విలువచేసే వజ్రాలను ఎగుమతి చేస్తుంది.

జూనియర్ కళాశాలల నిర్వహణకుజాయింట్ డైరెక్టర్ నియమించేప్రతిపాదన: విద్యాశాఖ పరిశీలన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 14: జూనియర్ కళాశాలల నిర్వహణ బాధ్యతను అర్హత అనుభవం కలిగిన ఒక జాయింట్ డైరెక్టర్‌కు అప్పగించే ప్రతిపాదన విద్యాశాఖ పరిశీలిస్తున్నదని తెలుస్తోంది. తెలంగాణలో జూనియర్ ఇంటర్‌మీడియెట్ మొదటి సంవత్సరం తరగతిలో ఈ నెల కొత్తగా విద్యార్థులను చేర్చుకోవటంలో, పరిపాలన సంబంధమైన సమస్యలు పలురెట్లు ఎక్కువ అయినై. లోగడ విద్యాశాఖ వారు పాటించిన విధంగా, ఆఫీసు సిబ్బంది నియామకం కోసం కళాశాలలవారు ఎదురు చూస్తున్నారు.

జూనియర్ కళాశాలలకు ప్రిన్సిపల్ ఏర్పాటు, లైబ్రరీ పుస్తకాల సప్లయి చేయటానికి ప్రాధాన్యత ఇచ్చి డైరెక్టరు చర్యలు తీసుకోటం ఆవుతున్నప్పటికీ, లెక్చరర్లు, ఫిజికల్ సైన్సు, విషయాలు., కామర్స్, ఇంగ్లీషులకు బోధించేందుకు పోస్టు గ్రాడ్యుయేట్‌లు తగినంత మంది లేక పోవటం వలన పెద్ద చిక్కు ఏర్పడింది.

ఇటువలి ప్రాంతీయ ఆందోళన మూలంగా తెలంగాణా వెలుపల నుంచి వచ్చే వ్యక్తులను ఉద్యోగాలలో తీసుకోరాదనే విధానం పెద్ద ఆటంకంగా తయారై ప్రధానంగా కామర్స్ విద్యార్థుల ప్రయోజనాలకు ఎక్కువగా దెబ్బ తగులుతున్నది. ఎం. కాం. డిగ్రీ గలవారు కొరతగా వుండటంతో వారిని నియమించే స్థానాలలో తక్కువ అర్హత అయిన బి. కాం డిగ్రీ గల వారిని నియమించటం జరుగుతున్నది.

జూనియర్ కాలేజీలను హైస్కూల్స్ నుంచి వేరు చేయటం జరిగిన కడన, కర్నూలు జిల్లా పరిషత్తుల చర్యను షిప్పు పద్ధతిని తొలగించి సామర్థ్యం పెంపొందించే చర్యగా పేర్కొంటూ అనేక వర్గాలలో హర్షం వ్యక్తం చేయబడింది.

సూపర్‌విజన్ (పర్యవేక్షణ) బాధ్యతను అప్పగించబడిన జిల్లా విద్యాశాఖ అధికారుల (డి. ఇ. ఒ. లు), ఉన్నతవిద్యకు సంబంధించిన పరిశీలన సిబ్బంది కొరత వలన. అదనపు బాధ్యతలను నిర్వర్తించటంలో ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తున్నది.

అన్నిటికంటే కీలక సమస్య, యూనివర్శిటీలతో అనుబంధం చేసే విషయం. జూనియర్ కాలేజీలను యూనివర్శిటీలకు అనుబంధం చేయాలంటే ముగ్గురు వైస్ ఛాన్సెలర్‌లు ల

సోషలిజంపై ఇందిరాగాంధి ధర్మపన్నాలు స్వార్థపూరితం

కాకినాడ బహిరంగసభలో శ్రీ సంజీవరెడ్డి విమర్శ: వాక్స్వాతంత్ర్యాన్ని అరికట్టడం దేశపతనానికి హేతువని హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి) కాకినాడ, సెప్టెంబరు 14 :

గంపెడు ఆరోపణలతో, అవినీతితో మునిగివున్న బ్రహ్మానంద రెడ్డి, ఇందిరాగాంధీలపై దర్యాప్తుకోరడానికి ఎవరికి పిర్యాదు చేయాలో అర్థంకాని స్థితి ఏర్పడిపోయిందని కాంగ్రెస్ నాయకులు శ్రీ నీలం సంజీవ రెడ్డి నిన్న రాత్రి ఇక్కడ జరిగిన పెద్ద బహిరంగసభలో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు.

తోడ సంజీవరెడ్డిగారి మరో ముఖ్యమంత్రి గారి తప్పులు చేస్తే జవహర్లాల్ నెహ్రూకు పిర్యాదు చేసుకోడానికి అవకాశం ఉండేదని కాని నేడు పరిస్థితి తలక్రిందులయిందనీ, నైతిక విలువలుగల ధైర్య స్థయిర్యాలు గల గాంధి నెహ్రూ పటేల్లవంటి నాయకులు శకమవడంవల్లే శోచనీయ పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి తమ ప్రసంగంలో ఇలా అన్నారు : "నేను చెప్పింది అంతా అంగీకరించాలని నేను భావించను. వాక్స్వాతంత్ర్యాన్ని అరికట్టడానికి ప్రయత్నించడం దేశ ఏకత్వానికి హేతువు. దేశంలో పరిస్థితులు అధ్వాన్నం ఉన్నాయి. నడిబజారులో బాంబులు విస్ఫోటనం చేయడమే ఏర్పడింది. ఒక రాజకీయ పార్టీకి తమ విధానాలను ప్రజలకు విన్పించుకునే హక్కు ఉన్నది.

పోషణం గురించి శ్రీమతి ఇందిరాగాంధి మొదలు ప్రభుత్వాన్ని ఆక్షేపించుచున్న విన్న పెట్టుబడిదారులు, భూస్వాములు జన్మసిద్ధులు చెలుకున్నారు. దీనిలో స్వార్థమే కాని పరమార్థం లేదు. వీరి మాటలకు ప్రజలు ఎంతో కాలం మోసపోరు. భూ ఆక్రమణ, ఇళ్లు ఆక్రమణ, మొదలైన ఉద్యమాలు ప్రారంభమయితే దేశ భద్రత, వ్యక్తి స్వాతంత్ర్యం, స్వేచ్ఛ మృగ్యమయి పోతాయి. ఈ పరిస్థితులు కొనసాగడానికి వీలులేదు.

37 సంవత్సరాల క్రితం కాంగ్రెసు కార్యకర్తగా స్వాతంత్ర్య సముపార్జనకు ఏ విధంగా దీక్ష వహించానో, అలాగే స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం రక్షణకు నేడు తిరిగి గ్రామ గ్రామాలలో తిరిగి చెప్పడానికి నిర్ణయించుకొన్నాను.

ఇతరు పార్లమెంటు సభ్యులు డాక్టర్ టి.ఎన్. సింగ్ అధ్యక్షత వహించారు. ఎట్టా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దేవిసెట్టి చలపతిరావు స్వాగతం పలికారు.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ పెండేకంటివెంకటసుబ్బయ్య మాట్లాడుతూ బహుముఖమైన పార్టీలవల్ల దేశ ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడిందన్నారు. కాంగ్రెసులో చీలికలు వస్తే విస్తేజమైతే, బలహీనమయితే దేశానికి నష్టం వాటిల్లవదని, ఇతర పరిణామాలు ప్రభావం ఇతర పార్టీల మీద పడ్డాయన్నారు. విశాఖపట్టంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి స్థలాన్నయినా శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం ఎన్నిక చేయలేకపోయిందని విచారమన్నారు. కర్నూల్ డి.ఎస్. రాజు మాట్లాడుతూ, దేశంలో అరాచకంపెరుగుతూండడం చేస్తున్నదని, ప్రజలు తమ కర్తవ్యాన్ని ఎరిగి పరిస్థితులను మెరుగుపరచుకోవాలని అన్నారు. ఉభయ గోదావరి జిల్లాల నంబేరెడ్డికి ఎంతో బులపడి ఉన్నాయని, అక్కడి ప్రజలు వారిని అనుసరించగలరని అన్నారు.

శ్రీ ప్రగడ కోటయ్య మాట్లాడుతూ, దేశంలో జరుగుతున్న ఆక్రమాలు, దమర్లు న్యాయాలు, అన్యాయాలు నిరోధించడానికి ప్రజలను సమీకరించడానికి శ్రీ సంజీవరెడ్డి పర్యటిస్తున్నారని అన్నారు.

పి.సి.సి. కార్యదర్శులు శ్రీ జి.సి. కొండయ్య, శ్రీ ఎం.వి.ఎస్. సుబ్బరాజు, పార్లమెంటు సభ్యులు శ్రీ దాట్ల బలరామరాజు, శాసనసభ్యులు శ్రీ కోన ప్రభాకరరావు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఏలేటి పద్మరాజు ప్రభృతులు శ్రీ సంజీవరెడ్డి వెంట ఉన్నారు.

ఈ జిల్లాలో ప్రముఖ శాసనసభ్యుడు ఇంత వరకు ఏ రాజకీయపార్టీతోను ప్రమేయం లేని శ్రీ ముద్రగడ వీరరాఘవరావు నిన్న శ్రీ సంజీవరెడ్డి కార్యక్రమంలో పాల్గొని ఆయనకు పూలమాల వేశారు. శ్రీ సంజీవరెడ్డి అంతకుముందు జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో కార్యకర్తలనుద్దేశించి ప్రసంగిస్తూ, దేశంలో స్వేచ్ఛా భావాలను, పెంపొందించి, అవినీతి చర్యలను నిరోధించడానికి కాంగ్రెసు కార్యకర్తలు ముందుకు రావాలని ఉద్బోధించారు. ఈ సభకు శ్రీ ఎం.వి.ఎస్. సుబ్బరాజు అధ్యక్షత వహించారు.

ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య రాజోలు తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బిక్కిన గోపాలకృష్ణ, రాజమండ్రి కాంగ్రెసు నాయకులు శ్రీ యాపనవెంకటస్వామి, అమలాపురం తాలూకా యువజన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆర్. భీమశంకరం, శ్రీ సి.వి.ఎస్. భీమశంకరం ప్రసంగించారు.

శ్రీ జి. సి. కొండయ్య ప్రసంగం

నిన్న రామచంద్రపురంలో జరిగిన సభలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జి. సి. కొండయ్య మాట్లాడుతూ, శ్రీ సంజీవరెడ్డి సభలను భగ్నం చేయడానికి అధికార కాంగ్రెస్ నాయకులు ప్రయత్నించారని, శ్రీ సంజీవరెడ్డి పాల్గొనే సభలకు పోలీసు కావడ్డని ప్రజలకు విజ్ఞప్తి చేశారని, కాని వారి ప్రయత్నాలు ఘోరంగా విఫలమయినాయని శ్రీ సంజీవరెడ్డి సభలకు ప్రజలు అధిక సంఖ్యలో పోటెత్తుతున్నారని అన్నారు.

ప్రజలపట్ల, ప్రజాభిప్రాయంపట్ల గౌరవంలేని ప్రభుత్వాన్ని గద్దెదించవలసి వస్తుందని ఆయన అన్నారు. శాసన సభ్యుడు శ్రీ ప్రగడ కోటయ్య మాట్లాడుతూ, శ్రీ బ్రహ్మానంద రెడ్డి తన పదవిని సుస్థిరం చేసుకోవడం కోసం అధికార సంబంధమైన ఎత్తుగడలను అనుసరిస్తున్నారని ఆరోపించారు. చేతి కళల అభివృద్ధి పట్ల ఆయన నవతితల్లి ప్రేమను చూపిస్తున్నారన్నారు.

సంస్థాకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వెంకటసుబ్బయ్య, పార్లమెంటు సభ్యుడు శ్రీ దాట్ల బలరాజు, శాసన సభ్యుడు శ్రీ ఎం. వి. ఎస్. సుబ్బరాజు(పి. సి.సి. కార్యదర్శి) శాసన సభ్యుడు శ్రీ కోన ప్రభాకరరావు,డి.సి.సి. అధ్యక్షుడు శ్రీ వై. పద్మరాజు, కొత్తపేట సమితి అధ్యక్షుడు శ్రీ కె. రామకృష్ణంరాజు సభకు హాజరయినవారికి వున్నారు. స్థానిక సంస్థల తరపున శ్రీ నందిగాడ సత్యనారాయణరావు, శ్రీ పి. ఆదినారాయణరావు, ముద్రగడ వెంకటస్వామి నాయుడు శ్రీ సంజీవరెడ్డి శివర్పును బహూకరించారు.

—:o:—

ఒరిస్సాలో వరదల ఉధృతి

కటక్, సెప్టెంబర్ 14: వరదలతో పొంగి ప్రవహిస్తున్న బ్రాహ్మణీనది, ఇంకా కొద్ది వరదలు వెచ్చితే కటక్ జిల్లా, భద్రపుందాయా, ధర్మశాల ప్రాంతాలలో కరకట్టలకు గండి పడగల ప్రమాదం ఏర్పడింది.

గ్రామస్థులను సురక్షిత ప్రాంతాలకు వెళ్లవలసిందిగా ఆదేశించటం జరిగింది.జేనాపూర్‌లో నది నీటిమట్టం నిన్న ఉదయం ప్రమాద స్థాయికి ఒక్క అడుగు మాత్రం తక్కువగా ఉన్నది.

డెంకనాల్ జిల్లాలోని తాల్చేర్‌లో ప్రమాద స్థాయికి నది నీటిమట్టం, 7 అడుగులు ఎక్కువగా ఉన్నది.

కటక్‌జిల్లా జాజ్‌పూరులు నిన్న ప్రమాద స్థాయి 3 అడుగులు మించిన బైతరణినది, తరువాత నీటిమట్టం తగ్గటం ప్రారంభించింది.

బాలసూరుజిల్లాలోని జాలేశ్వర్ పట్టణం అంతా సువర్ణరేఖనది వరద నీటిలో మునిగినట్లు నిన్న భువనేశ్వర్‌కు అందిన వార్తలలో తెలియవచ్చింది.

బాలహార్ జిల్లాలో జాలేశ్వర్ మాత్రమే కాక బస్తా పంచాయితీ సమితిలోని జేలా పూర్ గ్రామంకూడా వరదనీటి మునిగినట్లు తెలుస్తోంది.

మరొక 10 వేల ఎకరాల పరిచేలు వరద నీటిలో మునిగిపోయి వంటలు మరల నష్టం సంభవించింది.

వరదలకు 54 మంది మృతి

బెంగాల్‌లో పరిస్థితి

కలకత్తా, సెప్టెంబరు 14 : పశ్చిమ బెంగాలులో ఇటీవలి వరదలవల్ల కనీసం 54 మంది మరణించినట్లు నిన్న ఇక్కడకు అందిన అధికార వర్తమానం వల్ల తెలిసింది.

మృతుల సంఖ్యకు సంబంధించి జిల్లాల వారీగా వివరాలివి : హూగ్లీ—19, హావ్రా—11, ముర్షీదాబాద్—5, 24 పరగణాలు—9, బర్డ్వాన్—6, మిడ్నాపూర్—2, చేర్‌పూర్—2

హావ్రా జిల్లాలో 25 వేల గృహాలు కూలిపోయాయి. జిల్లాలో వరదకు విశేషంగా గురి అయిన ప్రాంతాలకు వందిన ఆహార పదార్థాలను సైనిక ట్రక్కులో పంపించారు.

తుపాకి గుండు తగిలి ఒకని మృతి

కొండపల్లి వద్ద దుర్ఘటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 14 : కృష్ణా జిల్లా కొండపల్లి, పోలీసు స్టేషన్ పరిధులలో ఉన్న గెడ్డపమడుగు గ్రామంలో 11 తేదీ రాత్రి ఒక తుపాకి గుండుకు గురియై వీరయ్య అనే వ్యక్తి మరణించాడు.

గెడ్డపమడుగు గ్రామంలోని ఒక పొలంలోనికి ఆడని పంది ప్రవేశించిందన్న ఆగ్రహంతో దాన్ని కాల్చి చంపడానికి ధర్మజ్ఞాని అనే వ్యక్తి తన తుపాకితో ప్రేల్చాడు. ఆ తుపాకి గుండు పక్కన ఉన్న పంటపొలంలో పనిచేస్తున్న వీరయ్యకు పొరపాటున తగిలి తీవ్రంగా గాయపడ్డాడు.

గాయాలు తగిలిన వీరయ్యను వెల్లనాడిన తరువాత గ్రామ ముఖ్యులు దగ్గరకు తీసుకెళ్లి, ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేసుకొన్నారు. తరువాత కొండపల్లి పోలీసు స్టేషనుకు తీసుకువెళ్లగా అక్కడ ఆయన మరణించారు.

కొండపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నికోసియా, సెప్టెంబరు 14 : అరబ్ గెరిల్లాలు అటకాయించిన బి.ఓ.ఎ.సి. విమానంలోని 60 మంది ప్రయాణికులు నిన్న ప్రత్యేక విమానంలో ఇక్కడనుంచి లండన్ కు వెళ్లారు. వీరిలో 31 మంది బ్రిటిష్ బడిపిల్లలు ఉన్నారు.

కేంద్రంలో సుస్థిర ప్రభుత్వ ఆవశ్యకత

- ఇందిరాగాంధి ఉద్ఘాటన

కన్నమూరు, సెప్టెంబరు 14 : కేంద్రంలో ప్రభుత్వం బలంగా సుస్థిరంగా ఉండటం ఆవశ్యకమనీ, బలమైన కేంద్రం లేని పక్షంలో మొత్తం దేశంగాని, రాష్ట్రాలుగాని అభివృద్ధి చెందలేవనీ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి కేరళ ఉత్తర భాగంలో అనేక ఊళ్లలో ఎన్నికల ప్రచార సభలలో మాట్లాడుతూ నిన్న పేర్కొన్నారు.

కేరళ మధ్యంతర ఎన్నికలు సెప్టెంబరు 17వ జరుగుతవి.

కొన్ని పార్టీలు కేంద్రంపై పోరాటం సాగించే దోరణిలో మాట్లాడుతున్నవి. రాష్ట్రప్రభుత్వాలు కనుక కేంద్రంలో సారాటం మొదలుపెడితే, కేంద్రం ఏమయినా ప్రయోజనకరమైనదని చేయదల్చిన అది ఇంకా ఎక్కువ కష్టమయిన వ్యవహారం అవుతుంది అని ప్రధాని పేర్కొన్నారు.

—:o:—

గుండె పోటుతో మృతిని నివారించే మాత్రలు

లండన్, సెప్టెంబరు 14: గుండెపోటు వలన మరణాన్ని రాకుండా తప్పించే ఒక మాత్ర కొద్ది సంవత్సరాలలో అభ్యంకరగలదని మొన్నఇక్కడ ప్రపంచ ప్రాదేశిక వైద్య మహాసభలో చెల్లడించబడింది.

లండన్‌లోని మిడిల్‌సెక్స్ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ వాల్టర్‌సామర్‌విల్, మహాసభ ప్రతినిధుల ముందు మాట్లాడుతూ యీ మాత్ర, బాగా గుండెజబ్బుకు లోనయిన పురుషుల గుండె, నాడి దోషాలను, మామూలుగా మృతికి దారితీసే దోషాలను నివారించగలదని పేర్కొన్నారు.

ఇప్పుడు మామూలుగా గర్భనిరోధపు మాత్రలను స్త్రీలు రోజూ వాడుతున్నట్లు గానే, యీ మాత్రను రోజూ గుండెజబ్బుగల మనుషులు వాడతారని తాము చెప్పగలమని డాక్టర్ సామర్‌విల్ చెప్పారు.

వ్యవసాయ అసిస్టెంట్ల ఎన్నికలో జాప్యం

రాష్ట్ర సంఘం కార్యదర్శి నిరసన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 14: ఆంధ్ర పబ్లిక్‌సర్వీస్ కమిషన్‌వారు సకాలంలో ప్రకటన చేసి, అభ్యర్థుల ఎన్నిక నిర్వహించి, ఫలితాలు ప్రకటించక పోవటంవేత 800 మందికిపైగా తాత్కాలిక ప్రాతిపదికపై ఎట్టి ఉద్యోగ భద్రత లేకుండా వ్యవసాయ అసిస్టెంట్లు ఉద్యోగాలు చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ అసిస్టెంట సంఘం కార్యదర్శి శ్రీ అప్పారావు నిన్న విలేకరులతో మాట్లాడుతూ 1968లో సభీను కమిషన్ జరిపిన పరీక్షల ఫలితాలు యింతవరకు ప్రకటించనేలేదని అన్నారు.

ఖాళీల సంఖ్య ఎంత తక్కువగా ఉన్నప్పటికీ, వీటిని సర్వీస్ కమిషన్ భర్తీచేసే టట్లు చేయాలనీ, ఉద్యోగుల సర్దుబాటు క్రమబద్ధం చేయాలనీ శ్రీ అప్పారావుకోరారు.

జిల్లా వ్యవసాయ అధికారుల ఉద్యోగాలకు ప్రమోషన్‌లు యిచ్చే విషయంలో ఆయాపేర్లను ఆమోదించటంలో జరిగే ఆలస్యం వలన అనేక ఉద్యోగాలు ఖాళీగా వున్నాయనీ, యీ కారణంగా కేంద్రం చేపట్టిన పలుకార్యక్రమాలు అమలుకాకుండా పోతున్నాయనీ ఆయన అన్నారు.

స్వాతంత్ర్యయోధుడు, కార్యశీలి శ్రీ జగన్నాథరాజు

భీమవరంలో జరిగిన సన్మానసభలో పలువురి ప్రముఖుల ప్రశంస

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

భీమవరం, సెప్టెంబరు 14 : శ్రీ గాదిరాజు జగన్నాథరాజు బహుముఖ ప్రజ్ఞాధురీణుడు స్వాతంత్ర్య సమరయోధుడు, కార్యశీలి, కార్యదక్షుడు, విరాడయుడు, రాజనీతి పురుషుడు అని ఆయన సాలుగు దశాబ్దాలప్రజల ప్రజాసేవచేసి యిప్పుడుఇక్కడ నుంచి ప్రకటించిన హైదరాబాద్‌కు మారుతున్నప్పుడు సందర్భంలో ఏర్పాటు చేసిన గొప్ప సన్మాన సభలో పదివేల మంది సమక్షంలో పలువురు ప్రశంసించారు.

డి. ఎన్. ఆర్. కళాశాల కార్యదర్శిగా, మునిసిపల్ చైర్మెన్‌గా న్యాయవాదిగా ఆయన కనించిన సేవ, ప్రదర్శించిన ప్రజ్ఞాపాటవం అనన్యమైనవని వక్తలు ప్రశంసించారు. 70 సంవత్సరాల పుట్టిన్నాళ్ల శ్రీ జగన్నాథరాజుకు 70 సంస్థల ప్రతినిధులు పూలమాలలు సన్మాన పత్రాలు సమర్పించారు.

డి. ఎన్. ఆర్. కళాశాల ఆట స్థలంలో మువిశాలమైన చలువపందిరి ఇరువైపులా వేదిక నిండ అందమైన షామియానాలు ఏర్పాటు చేశారు. ఈ సన్మాన సభకు పార్లమెంటు సభ్యులు శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రభుత్వ హోంశాఖామంత్రి శ్రీ జలగం వెంగళరావు సభలకు ప్రారంభోత్సవం చేశారు.

రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ పి.తిమ్మారెడ్డి సత్కార ఫలకం ప్రదానం చేశారు.

శ్రీ జగన్నాథరాజు సన్మాన సంఘం డి.ఎన్. ఆర్. కళాశాల పాలక వర్గం, న్యాయవరుల సంఘం, టవున్‌హాల్‌కమిటీ సంప్రదాయ వర్తక సంఘం, మహిళా సంఘం, ప్రెస్‌క్లబ్, టవున్ కాంగ్రెసు రైస్ మిల్లర్ల సంఘం మొదలగు సంస్థలు సన్మాన పత్రాలు సమర్పించాయి. ఈ సన్మాన సభకు తాలూకాలోని అనేక గ్రామాలనుంచేగాక, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలోని పలుప్రాంతాల నుంచి అభిమానులువచ్చారు. పశ్చిమగోదావరి జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ ఆల్లూరి బాపినీడు, భీమవరం చైర్మెన్ శ్రీ తటవర్తి వరసింహారావు, శాసన సభ్యులు శ్రీ మూర్తిరాజు, శ్రీ విజయ నరసింహరాజు, శ్రీ భూపతిరాజు, శ్రీ విజయకుమారరాజు, శ్రీ కనకరాజు, దేవభక్తులు శ్రీ ముదిగంటి జగన్నాథశాస్త్రి, శ్రీ గొట్టిముక్కల రామచంద్రరాజు, శ్రీ గోకరాజు శ్రీరామరాజు, శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణ, శాసన మండలి సభ్యులు శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావు, పెదవలి సమితి అధ్యక్షులు శ్రీ నిడదవోలు ముత్యంజయరావు ప్రభృతులు సభకు హాజరయినారు.

క్రియుతులు కంచికామకోటిపీఠాధిపతులు త్రివిక్రమ రామానందభారతీస్వామి వారు, డాక్టర్ కె. ఎల్. రావు, కర్నల్ డి. ఎన్. రాజు, ఎం. ఆనందతాయిం అయ్యంగార్, ఎన్. జి. రంగా, గాతు లచ్చన్న, గొట్టిపాటి బ్రహ్మయ్య, నాదిలాల గోపాలకృష్ణయ్య, జిజశంకరస్వామి మొదలగువారు శుభాకాంక్షలు అందజేశారు. శ్రీ వెరుకువాడ మబ్బారావు స్వాగత సన్మాన పత్రం సమర్పించారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం తమ ప్రసంగంలో ధర్మం, సత్యంపునాదులుగా భారత ప్రజలందరూ సమాన సౌఖ్య గౌరవాలతో నివసించే నూతన సమాజాన్ని మనం నెలకొల్పుకోవాలన్నారు. అందుకనే దేశంలో ఈనాడు ఎంతో ఆందోళన ఆవేదన బయల్దేరిందన్నారు. ఈ బాధ్యతలు నిర్వహించడం ద్వారా భారతదేశం ప్రపంచానికే మార్గదర్శి కావాలని ఆశించారు.

ధర్మం, సత్యంతోపాటే అహింసకూడా వుంటుందని నీటన్నిటి ఆధారంతో నైతిక విలువలుకాపాడుకుంటూ నూతన సమాజాన్ని నిర్మించు కోవాలన్నారు.

శ్రీ తిమ్మారెడ్డి తమ ప్రసంగంలో దేశ ప్రజలలో వారి దేశభక్తిలో తమకు విశ్వాసం ఉన్నదని ప్రకటించారు.

నేటి యువకులు, విద్యావంతులలో ఎంతో మేధావంతులు ఉన్నారని, వారు ఉత్తమోత్తమ పౌరులుగా రూపొందగలరని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అటువంటి పరిస్థితులను కల్పించడానికి విద్యాసంస్థల బాధ్యత గురుతరమయినదని, నేటి విద్యా సంస్థలలో చదువు కొంత తక్కువ చెప్పినా, విద్యార్థులలో దేశభక్తి, త్యాగనిరతి అలవడేట్లు చేయాలని ఉపాధ్యాయులకు ఆయన ఉద్బోధించారు.

శాసనసభ్యులు శ్రీ మూర్తిరాజు తన ప్రసంగంలో నేటి సమాజంలో అవినీతికి, క్రమశిక్షణారాహిత్యానికి విద్యావంస్థలే కారణమని ఆరోపించారు. విద్యా సంస్థలలో విద్యార్థి సంఘం ఎన్నికల కార్యక్రమానికి విద్యార్థులెంతో ప్రాముఖ్యాన్ని ఇస్తున్నారని అక్కడే అవినీతి అక్రమ వ్యవహారం బయలుదేరుతోందని స్పష్టం చేశారు.

సామ్యవాదం అనేమాటకు ప్రచారం బయలుదేరిందని ప్రచారం చేస్తున్న వారెవరూ తమ సొంత ఆస్తిని విడనాడడం లేదని విమర్శించారు.

శ్రీ వి. వెంకట నారాయణ ప్రసంగించారు.

శ్రీ జగన్నాథరాజు తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతా తెల్పుతూ తాము అనేక రంగాలలో సేవ చేయడానికి అవకాశమిచ్చిన భీమవరం పట్టణ, తాలూకా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఏ రంగంలో పనిచేసినా తాము కొన్ని సిద్ధాంతాలకు, ఆశయాలకు కట్టుబడి పనిచేశామని, అన్ని రంగాలలోకూడా అనేక మంది శత్రువులు తయారయినవారని, అంతా తమ జీవిత నిర్వహణలో జయాపజయాలలో కాని, శత్రు మిత్రులతో వ్యవహరించడంలోగాని తామెప్పుడు నిరాశ, నిస్పృహలకు లోను కాకుండా ఏర్పాటుచేసుకున్న మార్గాన ప్రవర్తించడానికి తమ సంతృప్తిని ప్రకటించారు. హైదరాబాద్ వెడుతున్నా భీమవరం ప్రజలను మరచిపోలేమని తమ అవసరం వారికి ఎప్పుడు కలిగినే అప్పుడు హాజరవుతానని అన్నారు.

శ్రీ రామభద్రరాజు వందనసమర్పణ చేశారు



శ్రీ జగన్నాథరాజు

ఎరువుల పంపిణీకి కొత్త విధానం

అక్టోబరు ఒకటి నుంచి అమలు: రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 14 : రాష్ట్రములో లభ్యమవుతున్న నత్రజని ఎరువుల పంపిణీ విషయమై నవరించిన విధానాన్ని అక్టోబరు ఒకటవ తేదీనుంచి అమలుపరచాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది.

ప్రస్తుతం అమలులో ఉన్న పద్ధతి అక్టోబరు ఒకటవ తేదీతో రద్దు అవుతుంది.

సహకార సంఘాల ద్వారా ఎరువులను మొత్తంగా పంపిణీ చేసే పద్ధతి తొలగించబడి, ఇకనుంచి సక్రమంగా పనిచేస్తున్నట్లు నిర్ణయించబడిన జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలకు పెద్ద మొత్తాలలో ఎరువులు కేటాయించబడులని. మితా ఎరువుల నిల్వలు గుర్తించబడిన ప్రైవేట్ డీలర్ల ద్వారా పంపిణీ అవుతాయి.

జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీల సెంట్రల్ కోపరేటివ్ బ్యాంకులనుంచి, సెడ్యూల్డ్ బ్యాంకులనుంచి పరపతి సౌకర్యాలు పొందాలి. సరుకు నిల్వల విలువను ప్రభుత్వానికి జమకట్టాలి. సక్రమంగా పనిచేస్తున్న జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలకు మిగతా డబ్బు ప్రభుత్వం ఇస్తుంది.

జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలకు, ప్రైవేట్ డీలర్లకు 45 రోజులకొకసారి వారుదా చెల్లింపు పద్ధతిపై ఎరువులు సప్లై చేయబడుతవి. వీరు సెడ్యూల్డ్ బ్యాంకులనుంచిగాని, లేదా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకులనుంచిగాని పరపతి పొందిన లేఖను చూపించారి. జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలకిచ్చే సప్లైల విలువలో రెండుస్థర శాతం, ప్రైవేట్ డీలరుకు యిచ్చే సరుకు విలువలో అయిదు శాతం డబ్బును ముందుగానే సెక్యూరిటీ క్రింద వసూలు చేస్తారు. స్టాకు చేరగానే వాటిని విడుదల చేసి తీసుకోని పక్షంలో సెక్యూరిటీ డబ్బు వాపసు ఇవ్వబడదు.

జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలు ఎరువుల విలువను, దానితోపాటు ఏడున్నరశాతం వడ్డీని చెల్లించవలసి ఉంటుంది. ఒక మెట్రిక్ టన్నుకు పరిపాలనా సంబంధమైన ఖర్చులకుగాను అయిదు రూపాయలు చెల్లించాలి. ప్రమాదాల నివారణ నిధి క్రింద మెట్రిక్ టన్నుకు రూపాయి చొప్పున చెల్లించాలి. ప్రోత్సాహ నిధి క్రింద మెట్రిక్ టన్నుకు 50 పైసల చొప్పున చెల్లించాలి.

పైన తెలిపిన పార్టీలను జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలకు విడుదల చేసిన స్టాకుకు సంబంధించి బ్యాంకులు, ప్రభుత్వానికి చెల్లించాలి.

ఇక ప్రైవేట్ డీలర్లకు సంబంధించి, ఏడున్నర శాతం వడ్డీతోపాటే ఎరువుల విలువ మొత్తాన్ని, పరిపాలన సంబంధమైన ఖర్చు అయినాను మెట్రిక్ టన్నుకు 10 రూపాయలు చొప్పున, ప్రోత్సాహ నిధి క్రింద మెట్రిక్ టన్నుకు రూపాయి చొప్పున బ్యాంకుల ప్రభుత్వానికి చెల్లించాలి.

ఇజ్రేల్‌చే అరబ్‌ల అరెస్టులు

వార్షిప్, సెప్టెంబరు 14 : ఇజ్రేల్ ఆక్రమణలో ఉన్న పలు ప్రాంతాలలో అనేక మంది అరబ్బులను ఇజ్రేలీ దళాలు నిన్న నిర్బంధంలోకి తీసుకున్నట్లు అధికార వర్గాల ద్వారా వెల్లడైంది.

జోర్డాన్‌లో పాలస్తీనా గెరిల్లాల చేతుల్లో చిక్కుకుని ఉన్న ఇజ్రేలీ విమాన ప్రయాణికులకు ఎట్టి ప్రమాదం రాకుండా, యీ అరబ్ దేశస్థులను ఇజ్రేల్ నిర్బంధంలోకి తీసుకున్నట్లు అరబ్ కుటుంబాల వారు చెప్తున్నారు.

పాలస్తీనా గెరిల్లాలు 40 మంది ఇజ్రేల్, పాశ్చాత్య దేశాలకు చెందిన విమాన ప్రయాణీకులకు ప్రతిదాడులుగా నిర్బంధంలో ఉంచుతున్నట్లు ప్రకటించారు.

ఇజ్రేలు అరెస్టు చేసిన వ్యక్తులకు అరబ్ గెరిల్లా సంస్థలతో సంబంధం ఉన్నట్లు భావిస్తున్నారు. ఈ అరబ్‌లు ఏ గెరిల్లా వర్గాలకు చెందినవారో తెలియరాలేదు

తూర్పు కలకత్తాలో పోలీసుల కాల్పులు

కలకత్తా, సెప్టెంబరు 14 తూర్పు కలకత్తాలో బాలిగంజ్ ప్రాంతంలో అల్లరి మూకలను చెదరగొట్టడానికి పోలీసులు నిన్న రెండు రౌండ్లు కాల్పు జరిపారు. అంతకుముందు మూకలు పోలీసులపై బాంబులను విసిరారు.

ఈ సంఘటనలో ఎవరూ గాయపడ్డ లేదు.

నక్సలైట్లచర్యలు అణచకపోతే దేశస్వాతంత్ర్యానికి ప్రమాదం

భీమవరం సభలో రాష్ట్రహోం మంత్రి శ్రీ వెంగళరావు హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

భీమవరం, సెప్టెంబరు 14 : నక్సలైట్ల చర్యలవల్లదేశానికిప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడిందని రాష్ట్ర అంతరంగిక వ్యవహారాల మంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్నఇక్కడ హెచ్చరించారు.

శ్రీ గాదిరాజు జగన్నాథరాజు సన్మాన సభలో శ్రీ వెంగళరావు పాల్గొన్నారు.

శ్రీ జలగం వెంగళరావు ప్రసంగిస్తూ, ఈనాడు దేశమందు మనం ఎలా కాపాడుకోవాలో భయం, ఆందోళన దేశ ప్రజలలో ఉన్నదని, బెంగాల్, కేరళ పరిస్థితులు చూస్తే అట్టి భయాందోళనల ఆధారరహితం కావని ఋజువు అవుతోందని చెప్పారు. దేశంలో అరాచక పరిస్థితులు తాండవిస్తున్నవని, చట్టంఅంటే భయం భక్తి పోయాయన్నారు. వీటన్నింటికి నక్సలైట్ల చర్యలు కారణమని, వారి చర్యలను తుదముట్టించకపోతే దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడం కష్టతరమవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

నక్సలైట్లు చైనా ఏజంట్లుఅని ఆయన ఆరోపించారు. ఒక వైపు పాకిస్తాన్ కొంత భూభాగాన్ని, మరో వైపు చైనా కొంత భూభాగాన్ని ఆక్రమించి ఉన్న ఈ దుస్థితిలో భారతీయులు అప్రమత్తతతో వ్యవహరించాల్సి వస్తోందని, దేశంలో శాంతిభద్రతలు సుస్థిరం అయ్యేలా ఆయన ఉద్బోధించారు.

సంస్థానాధీశుల సమస్య

శనివారం ఎట్టి చర్చలు ప్రధాని జరుపలేదట

బెంగుళూరు, సెప్టెంబరు 14: మాజీ సంస్థానాధీశుల గుర్తింపు రద్దు గురించి తాము సహచరులతో చర్చించటానికి మొన్న వ్యవధి లేక పోయిందని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిన్నఇచ్చట విలేకరులతో చెప్పారు.

తమ సహచరులతో చర్చించి అవసరమైతే పార్లమెంటు ప్రత్యేకసమావేశాలను ఏర్పాటు చేస్తారని అందుకు అవిడ చెప్పిన మాటలను ఒక విలేకరి గుర్తు చేయగా మొన్న తాము ఢిల్లీలో కొన్ని గంటలు మాత్రమే వున్నామని సహచరులతో చర్చలు జరపటానికి వీలు లేక పోయిందన్నారు.

మీరట్ జైలులో పోలీసులపై దాడి

16 మందికి గాయాలు

మీరట్, సెప్టెంబరు 14 : మీరట్ జిల్లా సెంట్రల్ జైలులో

గంటల పంచాంగం

శ్రీ సాధారణనామ సం. భాద్రపద శు. పూర్ణిమ: 1970 సం. సెప్టెంబరు 15 మంగళవారం మంగ : పూర్ణిమ : సా.4.39, పూర్వాభాద్ర: రా. 11.57, వర్జ్యం: ఉ. 8.26 మొదలు 9.51 వరకు.

1970 సం. సెప్టెంబరు 16 బుధవారం బుధ :బ. పాడ్యమి: వ. 1.07, ఉత్తరాభాద్ర: రా. 9.18, వర్జ్యం: ఉ. 8.29 మొదలు 9.55 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
సరవర దుష్ప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మవిదులు పెక్కురి
మహాభారతము

శ్రీ సాధారణనామసం. భాద్రపదశు. పూర్ణిమ : మంగళవారం

ఆకాశంలో మల్లింపు

ఆకాశంలో విమానాల మల్లింపు వ్యవహారము ఆ విమానాలలోని ప్రయాణీకుల వ్యవహారం పెద్ద రగడ అయిపోయింది. అరబ్ కమాండోలు తాము మళ్లించిన విమానాలను పేల్చివేసినా, ప్రయాణీకులను, ఆ విమానాల సిబ్బందిని వదిలిపెట్టారు. కాని కొంతమందిని బందీలుగా ఉంచుకున్నారు. పాశ్చాత్య దేశాలలో నిర్బంధంలోఉన్న గెరిల్లాలనిడిచిపెట్టకపోతే, ఈ కొంతమంది పౌరులకు ముడి పెట్టారు.

అయితే ఇప్పుడు ఈ వ్యవహారాలన్నిటిని ఖండిస్తున్న పాలస్తీనా విముక్తి ప్రజాసంఘటన తమ్మిళ్లో మిగిలి ఉన్న విమానాల ప్రయాణీకుల సంఖ్య ఎంత అన్న విషయం గూడా వివాదాలకు లోనవుతున్నది. బ్రిటన్ లో చేస్తున్న లెక్కల ప్రకారం ఆ మళ్లించబడిన ప్రయాణీకుల సంఖ్య 50 దాకా ఉన్నట్లు తేలుతున్నది గెరిల్లాల లెక్కల ప్రకారం అది 40 అని మొదట ప్రకటించబడింది. ఇప్పుడు దాదాపు 50 మంది దాకా ఉండవచ్చునని ప్రకటించారు. ఎయిర్ లైన్ల వారు మొత్తం 54 మంది అజ్ఞాతంగా జేలవలసి ఉన్నదంటున్నారు. ఇట్లా ఆ "బందీల" సంఖ్య తగాదాలో పడిపోతున్నది. ఈవ్యవహారం మనుష్యులతో సంబంధించిన వ్యవహారం గనుక, ఆ మళ్లింపులను సాగించిన వారు ఖచ్చితమైన లెక్కలు చెప్పడం, ఏ విధంగా చూచినా భావ్యం అనిపిస్తుంది.

అంతేగాక అసలు ఈ విమానాల మళ్లింపును గురించి చేయబడుతున్న వాదాలు గూడా విచిత్రంగా కనిపిస్తున్నాయి. ఎవరో, ఎవరినో నిర్బంధించాలని, బహుదేశాల వారు ప్రయాణాలు చేసేవిమానాలను మళ్ళించడంలో పద్ధతేమన్నా ఉన్నదా అన్న విషయాన్ని గూడా ఇక్కడ అరబ్ మిత్రులు ఆలోచించవలసిఉంది. అంతేగాక, ఈ వ్యవహారంతో అరబ్ మిత్రులలో అరబ్ మిత్రులకే తగాదాలు వచ్చాయి. దాదాపు అన్ని అరబ్ రాజ్యాలు ఈ మళ్లింపు చర్యను గర్హించాయి ప్రపంచం అంతా గూడా గర్హించింది. ఇందుకు సొడ్డును వారి నెత్తిమీదకు వీరి నెత్తిమీదకు రుద్దడానికి ఏవో రాజ్యాల వైఖరులు ఇటువంటి చర్యలకు కారణం అని వారు ప్రదర్శనం చేయడం తర్కమూ కాదు; పద్ధతీ కాదు. అందువల్లనే ఈ వ్యవహారాన్ని గురించి శాంతచిత్తంతో అంతా ఆలోచించుకోవలసిన అవసరంకనిపిస్తున్నది.

ఇప్పుడు అమెరికా వంటి రాజ్యాలు మానవీయాంశ భద్రతను గురించి చర్యలు తీసుకొంటున్నాయి. అమెరికా వారు అప్పుడే "ఆకాశ పోలీసు"లను ప్రవేశపెట్టారు. ఈ పద్ధతులలో మానవీయాలు ఎంత అరక్షితాలవుతున్నదీ చిత్రం అవుతున్నది. ఉన్న విషయాన్ని ఉన్నట్లు ఆలోచిస్తే అంతర్జాతీయ విమాన ప్రయాణాలను గురించి ఎటువంటి అఘాయిత్యాలు పని తలపెట్టడం అయినా అది సభ్యత అనిపించుకోదు. ఇప్పుడు మళ్లించబడిన విమానాల ప్రయాణీకులను కమాండోలు ఎంతో మర్యాదగా చూచి ఉండవచ్చు. వారికి ఎటువంటి లోటూ జరగకుండా గూడా వారు వ్యవహరించి ఉండవచ్చు. ఇది వారి మానవీయతకు, ఔదార్యానికి ఉదాహరణంగా నిలుస్తోంది అయితే, ఇందువల్ల అసలు జరగబడిన చర్య ఉచితమైనదని అనిపించుకోదు.

పైగా ఒక క్రియ జరిగితే, దాని కి ప్రతిక్రియ అంటూ ప్రారంభం అవుతుంది ఇప్పుడు ఇజ్రేల్ వారు అక్రమిత అరబ్ ప్రాంతాలలో దాదాపు 450 మందిని అరెస్టు చేయడమూ, వారిని ప్రతిబంధీగా వారు ఎట్టుకొన్నట్లు చెప్పబడుతూ ఉండడమూ, అందుకు ఎదురుగా తాము ఏమో చేస్తామని పాలస్తీనా విముక్తి ప్రజాసంఘటనవారు హెచ్చరించు చేయడమూ-వీనికి అంతు లేదా? ఇటువంటి పితూరీలతో మధ్యప్రాచ్యంలోని అసలు సమస్య క్లిష్టం అయిపోతున్నది. ఆ సమస్య పరిష్కారం ఇష్టం లేక ఇటువంటి విమానం మళ్లింపు పనులకు ఒక వర్గం కమాండోలు దిగుతున్నారా అని ఎవరైనా అనుమానిస్తే, కాదనేందుకు గూడా ఆస్కారం కనిపించదు.

దీనితోడు జోర్డాన్ లో అదో రకం తగాదా నడుస్తున్నది. గెరిల్లాలకు, ప్రభుత్వ సైన్యాలకు మధ్య ఘర్షణలు కొనసాగుతున్నాయి. అరబ్ రాజ్యాలలో ఎవరికీ ఇష్టం కాని విమానాల మళ్లింపు చర్యలు గాని, లేక ఆ బుబ్బులలో అరబ్బులు అమ్మాన్ వీధుల్లో ఘర్షణలు సాగించుకోవడం అరబ్ వాదానికి, లక్ష్యాలకు మర్యాదను తెచ్చిపెట్టేవిగా మాత్రం లేదు. అందువల్లనే ఈ వ్యవహారంలో తక్కిన రాజ్యాలకన్నా, అరబ్ రాజ్యాలు తమలో తాము మాట్లాడుకొని, ప్రపంచ ప్రజల మనస్సులలోవిరస భావాలను కలిగించే ఇటువంటి చర్యలను, పనులను నివారణ చేసేందుకు తగిన కృషి జరుపవలసి ఉన్నదని వేరుగా చెప్పవలసిన పని లేదు.

విబంధ రాజ్యసభ విజయం

టిటో ఎవరణ

బెల్గ్రేడ్, సెప్టెంబరు 14 : విబంధ అధినాయక సభ విఫలమవుతుందన్న కొందరి జోస్యం తప్పు అని లుసాకా మహాసభ నిరూపించిందని అధినాయక సభలో పాల్గొని మొన్న రాత్రి తిరిగి వచ్చిన యుగోస్లావియా అధ్యక్షుడు శ్రీ టిటో పేర్కొన్నారు.

విమానాశ్రయంలో దిగగానే ఆయన ఒక ప్రకటన చేస్తూ విబంధ రాజ్యాలు ఏ అగ్ర రాజ్యానికి వ్యతిరేకం కాదనీ, ఒక నైతిక, రాజకీయమైన కూటమి అని అభివర్ణించారు. ఐక్యరాజ్య సమితి రజతోత్సవాల సమయంలో విబంధ రాజ్యాలు పటిష్టంగా పని చేస్తాయని శ్రీ టిటో అన్నారు.

మార్క్సిస్టు పార్టీపైనా, సిండికేట్ నాయకులపైనా ప్రధానమంత్రి నిశిత విమర్శ

కోజికోడ్, సెప్టెంబరు 14

రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయాలని మార్క్సిస్టులు ప్రయత్నిస్తున్నారని కాగా దేశాన్ని వెనుకకు నెట్టుకు పోవాలని సిండికేట్ కాంగ్రెసువారు కోరుతున్నారని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ మాట్లాడుతూ విమర్శించారు.

సాయంత్రం యిక్కడ ఏర్పాటు చేయబడిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో శ్రీమతి ఇందిరాగాంధి ప్రసంగిస్తూ పై విధంగా చెప్పారు. ఈ సభకు లక్ష మందికి పైగా ప్రజలు హాజరైనారు.

శ్రీమతి గాంధీ తమ ప్రసంగంలో ఇంకా యిలా పేర్కొన్నారు.

"రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయదలచామని మార్క్సిస్టులు చెబుతున్నారు. దీనితో పాటుగా వారు ప్రజల హక్కులను కూడా హరిస్తారు.

ఇక సిండికేట్ కాంగ్రెసువారు పార్లమెంటులోను, అనేక చోట్ల ఎన్నికలలోను జన సంఘం, స్వతంత్ర పార్టీలతో చేతులు కలిపారు. కొన్ని చోట్ల వీరు మార్క్సిస్టులతో కూడా పొత్తు కలిపారు. కేరళ ప్రజలు ఇప్పుడు జరుగనున్న ఎన్నికలలో పెద్ద సవాలుమనుదుర్కొనున్నారు. అభివృద్ధి నిరోధక శక్తులకు యిక దేశానికి తీవ్రప్రమాదకరం. దేశం పురోగతికి ఈ శక్తులు అవరోధంగావున్నాయి,

"సంస్థా కాంగ్రెసుకు ఇప్పుడున్న కార్యక్రమం ఒక్కటే. అదేమిటంటే నన్ను ప్రధాని పదవినుంచి తొలగించడం. నన్ను పదవినుంచి తొలగించడం కోసం నాకు వ్యతిరేకంగా ఏ పని అయినా చేయవచ్చునని, ఏమైనా మాట్లాడవచ్చునని వారు భావిస్తున్నారు. నేను కమ్యూనిస్టునన్నారు. దేశాన్ని రష్యాకు తాకట్టు పెట్టానన్నారు.

కాంగ్రెసు విధానాలను అమలు పరచడంలో నేను చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదని, కూడా నిందిస్తున్నారు. వారు చేసిన ఈ ఆరోపణలలో నిజం ఎంతమాత్రం లేదు. నేను భారత్ సమైక్యతకోసం, సమగ్రతకోసం పరిపడడం కోసం నిలబడ్డాను.

నేను మతతత్వాన్ని విమర్శిస్తూ మాట్లాడుతూ ఉంటే అల్పసంఖ్యాకవర్గాలవాళ్లు నిందించడానికి వేలిని చెబుతున్నారని సిండికేట్ వారు, వారి మిత్రులు ఆరోపిస్తున్నారు. అల్పసంఖ్యాక వర్గాల హక్కులు కాపాడాలని నేను అనడంలో ఉద్దేశం అధిక సంఖ్యాకులపట్ల విద్వేషం రేపడమేనని చేసే ఆరోపణ అసంబద్ధం, అసంగతం కుట్రతో మైనట్టిది ఈ దేశంలో ఏ వర్గం అయినా తమ మనుగడకు భద్రత లేదని భయపడేట్లయితే, దేశం ఎన్నటికీ ముందుకు పోలేదు, చీలికలు ఏర్పడి అంతఃకలహాలకు దారి తీస్తుంది అని ప్రధాన మంత్రి హెచ్చరించారు. ఇంతకు ముందు ఒక గ్రామంలో జరిగిన బహిరంగ సభలో ఇదే విషయంపై ప్రధానమంత్రి మాట్లాడుతూ ఆవసమ్మకం ఏర్పడటం, ఒక వర్గానికి కాదని, మరో వర్గానికి రక్షణ భద్రతం ఇలాంటి చర్యల్ల దేశం రెండుగా చీలిపోయిందని అన్నారు.

ఇక్కడ జరిగిన ఈ సభలో ప్రధాన మంత్రి కాంగ్రెసులో చీలిక గురించి ప్రస్తావించారు. కాంగ్రెస్ వారిలో విభేదాలు బంగారూ ఎ. ఐ. సి. సి. తర్వాత తల ఎత్తాయని అంటున్నారు. కాని అది నిజంకాదు. అసలు దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడే విభేదాలు అంకురించాయి. అప్పట్లోనే కాంగ్రెస్ రెండు రకాల అభిప్రాయాలు ప్రస్ఫుటమయ్యాయి. ఒకటి నా తండ్రిగారు రూపొందించిన సోషలిస్టు పంథా, రెండవది పోషలిజంలో నమ్మకం లేనివారి పంథా. శ్రీ నెహ్రూ బ్రతికి ఉండగానే, ఆయన తన లక్ష్యం వైపు సాగిపోకుండా చాలా మంది ప్రతిబంధకాలు కల్పించారు. అందుకే ఎ. ఐ. సి. సి. ఆమోదించిన అనేక తీర్మానాలు అమలు కాకుండా పోయాయి. ఆయన జీవిత చరమ దశలో అన్నీ కష్టాలే. తన సహచరులే తనకు వ్యతిరేకంగా పని చేయడం ఈ కష్టాలకు కారణం అని ప్రధాన మంత్రి అన్నారు.

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని తాము ప్రధాన మంత్రిగా ఎన్నిక చేయించామని సిండికేట్ నాయకులు చెబుతున్నవి అబద్ధాలను ప్రధానమంత్రి ఖండించారు. పార్లమెంటరీ పార్టీలో ఆయనకు మెజారిటీ ఉన్నది కనుకనే ఆయన నెగ్గారని ఆమెఅన్నారు. ఇందిరాగాంధిని కూడా తాము ప్రధాన మంత్రిగా చేశామన్న సిండికేట్ నాయకుల వాదాన్ని ఆమె ప్రస్తావించి ఇలా అన్నారు : సిండికేట్ పెద్దలు కొందరు నన్ను బలపరిచిన మాట నిజమే, అయితే పార్లమెంటరీ పార్టీలో నాకు మెజారిటీ ఉన్నమాట కూడా నిజమే. నేను నెమ్మదస్తురాలనుతమకు కావలసిందల్లా నాచేత చేయించుకోవచ్చునని సిండికేట్ నాయకులు అనుకున్నారు. అంటే పెద్దలు కాంగ్రెస్ విధానాలను అచ్చటగా అనుసరించి ప్రజల సంక్షేమం కోసం కృషి చేసి ఉన్నట్లయితే, నేను వారు ఏం చేయమంటే అట్లా అనుకుండా చేసేదానిని. కాని వాళ్ళు అడుగుడునా ప్రతిబంధకాలు కల్పించడానికి ప్రయత్నించారు. పరిదాబాద్ మహాసభలో శ్రీ నిజలింగప్ప అధ్యక్షత వహించిన తరువాత పరిస్థితి ఉద్రేకాలతో నిండి సమస్యలు పోయాయి. కాంగ్రెస్ కార్యక్రమంలో ప్రతి అంశం శ్రీ నిజలింగప్ప వ్యతిరేకించారు. క్రితం సోషలిజానికి సంబంధించిన తీర్మానాలు తర్వాత నేను ప్రధానమంత్రిని అయిన తర్వాత నేను ప్రధానమంత్రిని అయిన తర్వాత నేను ప్రధానమంత్రిని అయిన

ఆచార్య భావే విశిష్ట వ్యక్తిత్వం

ఉపరాష్ట్రపతి ప్రభృతుల ప్రస్తుతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14 : ఆచార్య వినోబాభావే అనేక బాధలు, కష్టాలు కడలిలో నెట్టుకుపోతున్న దేశానికి దీప స్తంభం వంటివారని ఉపరాష్ట్రపతి శ్రీ జి.వి. సుబ్బయ్య మొన్న అభివర్ణించారు.

ఆచార్య భావే 75వ జన్మదినోత్సవం జరుపుటకు ఏర్పాటయిన సభకు ఆయన అధ్యక్షత వహించారు.

గాంధీజీకి భావే ఆధ్యాత్మిక వారసుడని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు.

గాంధీజీ, బాబాభావే బోధించిన సాంఘిక సమానత్వ క్షేమం సాధించబడింది లేదిదీ తెలుసుకోవటం ప్రజలు ఆత్మపరీక్ష చేసుకోవలసి ఉందని ఆయన అన్నారు.

విద్యాశాఖ మంత్రి డాక్టర్ వి.కె.ఆర్.వి. రావు మాట్లాడుతూ, నిజాయితీ, దృఢత్వం రెండూ ఉన్న భూదాన్ భావే మహనీయతకు దేశం అర్హం కేసుకోవటం జరుగలేదని అన్నారు.

సత్యం, సత్యం, సంస్కృతి, ఆధ్యాత్మికత మూర్తీభవించిన మహనీయుడు ఆచార్యభావే అని ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎం. హిదయతుల్లా అన్నారు.

గాయత్రీ నిధి అధ్యక్షులు శ్రీ ఆర్. ఆర్ జర్ మాట్లాడుతూ, ఆచరణ ద్వారా ఉన్నత ఆశయాలు భావాలు ద్వారా వ్యక్తం చేసిన మహనీయుడు భావే అని పేర్కొన్నారు.

లోకాపాలనే కాంక్ష ఏదో ఒక రోజున తప్పక దారితీయగలదని ఆచార్య భావే నిర్ధారించి, అయితే అది అహింసాయుత మార్గమే కావాలని ఆయన ఆకాంక్షించ శ్రీ దివాకర్ అభిభాషించారు.

టాంక్ సభలో సలహా జోహార్లు

టాంక్, సెప్టెంబరు 14: భూదాన యజ్ఞకర్తకుడు ఆచార్య వినోబాభావే 75 వ జన్మదిన సందర్భంగా మొన్న ఇక్కడ జరిగిన బహిరంగసభలో ఆయనకు మనంగా జోహార్లర్పించి నట్లు.

అధ్యక్షత వహించిన శ్రీ శ్రీమన్నారాయణ మాట్లాడుతూ, వినోబాభావేతో సుదీర్ఘసంభాషణలుగా తమకు గల పరిచయాలు ప్రస్తావించారు. గ్రామదానం, భూదాన్ ద్వారా ప్రజలను నిర్మాణాత్మక కార్యక్రమం వైపు నడిపించడానికి, శ్రీ భావే చేసిన ప్రయత్నాలను ప్రబోధించారని ఆయన అన్నారు.

ఈ సభలో శ్రీ జగత్ పండే (కుమంత్రిలోని ప్రజలందరూ ఆచార్య భావేకు గౌరవ వాత్సల్యాన్ని ఆయన వ్యక్తం చేశారు.

మహారాష్ట్ర శాసన సభాపతి శ్రీ భరాడే మాట్లాడుతూ, పేదలకు, దేశ ఆర్థిక వ్యవస్థకు భూదానం, గ్రామ స్వరాజ్యం, సర్వోదయ తత్వాలు ఎంత అవసరమో శ్రీ భావే తమ పనుల ద్వారా ఋజువు చేశారని పేర్కొన్నారు.

తమకు భారతదేశం సాంఘిక, ఆర్థిక పునర్నిర్మాణానికి శ్రీ భావే చేసిన దోహదం చరిత్రాత్మకమైనదని ఆయన చెప్పారు.

జన్మదినోత్సవం సందర్భంలో శ్రీ వినోబాభావే చిత్రపటానికి శ్రీ శ్రీమన్నారాయణ పూలమాల వేశారు.

గ్రామ స్వరాజ్య విధి కోసం మహారాష్ట్ర 10 లక్షల రూపాయలు సేకరించబడినవని, అక్టోబరు 2వ నేరాగ్రామ్‌లో వినోబాభావేకు కోటి రూపాయల నిధి బహూకరించబడుతుందని సభలో ప్రకటించబడింది.

—o:o—

సేలం ఉక్కు ఫ్యాక్టరీ కొన్ని వార్తలు ఖండన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14: సేలంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి అవసరమైన భూములను స్వాధీనం చేసుకోవడానికి ముందే తుదిస్థానం చేయడానికి ప్రధాని అంగీకరించారు అనే వార్తలలో నిజం లేదని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఈ నెల 16 వ సేలంలో ఉక్కు ఫ్యాక్టరికి శంకుస్థాపన చేయనున్నారు. డి. ఎం. కె. ప్రభుత్వం ఒత్తిడి వల్ల సేలం ఫ్యాక్టరీ విషయంలో మామూలుకు విరుద్ధమైన పద్ధతులు అనుసరిస్తున్నారని కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలు పై వ్యాఖ్యానిస్తూ అధికార ప్రతినిధి పై విధంగా అన్నారు.

ఈ ఫ్యాక్టరికి అవసరమైన భూములను స్వాధీనం చేసుకోవడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి తెలియజేసిందని వివరించారు. వాస్తవ ప్రణాళికా కాలంలో సేలం ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనను కేంద్రం కోరుతున్నదని ఈ లోగా జరగవలసిన ఏర్పాట్లు, నీటి వసతులు, సిబ్బంది గృహాలు, ఉన్నత పరిశ్రమల ప్రారంభం వంటివి కలవని, పెద్ద ప్రణాళికల నిర్మాణంలో అనుసరిస్తున్న పద్ధతులనే సేలంలో కూడా అనుసరిస్తున్నారని ఆ ప్రతినిధి స్పష్టం చేశారు.

—o:o—

కల్లూరి వీరయ్యచౌదరి కాలధర్మం

తెనాలి, సెప్టెంబరు 14 : జాతీయవాది, స్వాతంత్ర్య సమరవీరుడు, గుంటూరు జిల్లా బోర్డు మాజీ సభ్యుడు శ్రీ కల్లూరు వీరయ్య చౌదరి మొన్న తెల్లవారు జామున ఇక్కడ చనిపోయారు. ఆయన వయస్సు 70 సంవత్సరాలు.

స్వాతంత్ర్య సమరం ముమ్మరంగా సాగే రోజుల్లో శ్రీ వీరయ్య చౌదరి రెండు సార్లు జైలు జీవితం అనుభవించారు.

వీరికి ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ఎస్. ఎస్. సి. విద్యార్థులకు తిరిగి పరీక్ష

డి. పి. ఐ. కి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 14: ఎస్. ఎస్. సి. పరీక్షలో తప్పిపోయిన విద్యార్థుల సంఘం అధ్యక్షుడు శ్రీ సేక్‌అహ్మద్ సిద్దిపేట్, ప్రధాన కార్యదర్శి శ్రీ మీర్ కైజర్‌అలీ, ఉపాధ్యక్షుడు శ్రీ అబ్దుల్ జబీల్‌ఖాన్, సంయుక్త కార్యదర్శి శ్రీ వయ్యద్‌జియాఉద్దీన్, విన్న విద్యాశాఖాధికారి డైరెక్టర్ శ్రీ బి. ప్రతాపరెడ్డికి అయిదులంకా లలో కూడిన వినతిపత్రం సమర్పించారు.

శ్రీ అహ్మద్‌అలీ ఈ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించారు.

విద్యార్థుల కోర్కెలు యివి: ఎస్.ఎస్.సి. విద్యార్థులకు హాల్. ఎస్. సి. విద్యార్థులలో సమానమైన పరిగణన, ఉత్తీర్ణులు కావడానికిరావలసిన మార్కులు శాతాన్ని 35 శాతంనుంచి 30 శాతానికి తగ్గింపు, ప్రశ్న పత్రాలకు జవాబులు వ్రాసే గడువు పొడిగింపు, విద్యావంతుల్లో బోధించినపాఠాల ప్రకారం ఎస్. ఎస్. సి. విద్యార్థులందరికీ తిరిగి పరీక్ష, ప్రశ్న పత్రాలలో 'ఛాయిస్' పద్ధతి.

అంటేలుగా పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారిని ఈ ఏడాది జూనియర్ కళాశాలల్లో మొదటి ఏడాది కోర్సులో చేర్చుకొనడం జరుగుతుందని, విద్యార్థులు దవుర్జన్యయుత కార్యకలాపాలకు పాల్పడకుండా నిరోధించవలసిందని, విద్యాశాఖ డైరెక్టర్ ప్రతినిధి వర్గానికి చెప్పినట్లు తెలుస్తున్నది. పరీక్షలో ఉత్తీర్ణులు కావివారికి సదుపాయాలు కల్పించడానికి శాయశక్తులా కృషి చేస్తామని ఆయన హామీ కూడా యిచ్చారు.

—o:o—

రాజమండ్రిలో ధరల పెరుగుదల

రాజమండ్రి, సెప్టెంబరు 14: నిత్యావసర వస్తువుల ధరలు గత జూన్ నెలకూ, సెప్టెంబరు నెలకూ మధ్య నెలలో నిదానంగా పెరిగాయి. రోజు కూలి మీద ఆధారపడే కార్మికుడి నెల జీతాల మీద ఆధారపడే మధ్యతరగతి కుటుంబీకుల గోడు వివరాలు లేదు.

అక్కుళ్లు (బీదతరగతి—మధ్యతరగతి వారే) బియ్యం కె.జి. 1 కి రు. 1,10 పైసలున్నది. వేరుశనగపప్పు కె.జి. రు.6.00 నువ్వుపప్పుమానె కె.జి. రు. 9 లు. నెయ్యిపేట 1 కి రు. 14, వెన్న రు. 12.00, వస్త్ర ధాన్యాల ధరలు మాత్రము స్వల్పంగానే పెరిగాయి. పాలు లీటరు రు. 1.00, రు. 1,10లు వున్నది. కూరగాయల రేట్లు గత మూడువారాల్లో రెట్టింపు అయినాయి. తుపాను వల్ల గత సంవత్సరం కూరగాయలు తోటలు పోయినదానాయి అప్పట్లో ధరలు పెరిగినా—గత జూన్‌లో తగ్గాయి.

వంకాయలు కె.జి. జూన్‌లో 40 పైసలుంటే యిప్పుడు 80 పైసలు, రు. 1 ఇక్కు అన్ని రకాల కాయగూరలు ధరలు రెట్టింపు అయి కె.జి. 1 కి రు. 0.50 పైసలకు తక్కువ ఏదీ లేకుండా పోయింది.

ఒక పేటమంచి మంచి పేటకు పోవాలన్నా, రైలు స్టేషనుమంచి గాని, బస్సు స్టాండుమంచి గాని యింటికి చేరుకోవాలన్నా, రిక్షావాహనంరేటు కూడా రెట్టింపు పెరిగింది. కాఫీ హోటళ్లలో కూడా కాఫీ, టీ రేట్లు, జత యిడ్లీ రేటు 5 పైసలు పెంచారు.

(స్వ. వి.)

—o:o—

ఉద్యోగులు - ఉద్యోగాలు

హైదరాబాద్, సెప్టెంబరు 14: శ్రీ ఎస్. దశరథరామిరెడ్డి ఒంగోలుజిల్లా, పెనమ్పుజడ్డి ముందుకువచ్చే కేసులకు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా మూడేళ్ళపాటు నియమితులయ్యారు.

శ్రీ మర్రాజాహుస్సేన్, నెంపరకి జిల్లా మున్సిఫ్‌ను రివర్డన్ మీద ఇమ్మం పోలీసు ప్రాసిక్యూటర్ ఆఫీసరుగా నియమించారు.

శ్రీ డి. శివకుమార్‌శాస్త్రి, ఏలూరులో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను, ఈ నెల 1 నుంచి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా అడిషనల్ జిల్లా, పెనమ్పుజడ్డి ముందుకు వచ్చే కేసులకుగాను మూడేళ్ళపాటు నియమించారు.

శ్రీ వి. ఎస్. శాస్త్రి, సెలవునుంచి రాగానే పాల్వంచలో డివిజనల్ ఫారెస్టు ఆఫీసరుగా నియమితులయ్యారు.

శ్రీ మీరాల్లాఖాన్, ఇబ్రహింపట్నంలో డి. ఫై. ఎస్. పి. (సెలవుమీద వున్నారు) నారాయణపేటకు ట్రాన్స్‌ఫర్ చేశారు.

బ్యాంకుల జాతీయం ప్రయోజనాలు

గుంటూరు సభలో పలువురి వివరణ

గుంటూరు, సెప్టెంబరు 14 : శ్రీకాకుళం జిల్లా గిరిజన ప్రాంతాల్లో యూనియన్ బ్యాంకు ఏర్పాటు చేసిన బ్రాంచీలు సంతృప్తికరంగా పనిచేస్తున్నాయని, ఆ బ్యాంక్ చీఫ్ ఏజెంట్ శ్రీ వై. ఎస్. హెగ్డే చెప్పారు. ప్రాంతీయ గ్రంథాలయం, క్షేత్ర సమాచార శాఖ సంయుక్తంగా ఏర్పాటుచేసిన సభలో బ్యాంకుల జాతీయకరణ గురించి శ్రీ హెగ్డే ప్రసంగించారు.

జాతీయం చేయబడిన బ్యాంకులు రైతులకు, చిన్న పారిశ్రామికులకు పరపతి సౌకర్యం కలుగజేయటంలో మంచి సేవ చేశాయని, పేద ప్రజలకు అవి ఎంతో మేలు చేస్తున్నాయని శ్రీ హెగ్డే వివరించారు.

క్షేత్ర సమాచారశాఖ ప్రాంతీయ అధికారి శ్రీ బి.ఎస్.మూర్తి అధ్యక్షత వహించారు. బ్యాంకుల జాతీయకరణ జయప్రదంకావడానికి అధికార, అనధికార సంస్థలు కృషి చేయాలని ఆయన అన్నారు.

పోస్ట్‌గ్రాడ్యుయేట్ కేంద్రం అధ్యాపకుడు శ్రీ సి.సుబ్బారాయుడు మాట్లాడుతూ జాతీయకరణ ప్రతిఫలాలు అంచనా వేయడానికి ఏడాది కాలం చాలదనీ ఇంకా కొంత కాలం చూడాలని అన్నారు.

డాక్టర్ బి.వి. రామకృష్ణరావు మాట్లాడుతూ బ్యాంకుల జాతీయకరణవల్ల సద్భావం కలుగలేదని, బ్యాంకు బ్రాంచీల సంఖ్య మాత్రం పెరిగినదని అన్నారు.

క్షేత్ర సమాచార అధికారి శ్రీ ఎం.ఎస్. ఆర్. కృష్ణారావు స్వాగతం చెప్పారు. రీజియన్ శ్రీ టి.వి. రమణయ్య వందనసమర్పణ చేశారు.

తెనాలి వైద్యసంఘం నూతనకార్యవర్గం

తెనాలి, సెప్టెంబరు 14: గత ఆదివారం నాడు ఇండియన్ మెడికల్ ఎసోసియేషన్ (తెనాలి బ్రాంచి) ప్రత్యేక సమావేశం ఇక్కడ ఇండియన్ మెడికల్ ఎసోసియేషన్ భవనంలో జరిగింది. 1970 క్రింది నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: డా. కొడాలి వీరయ్యచౌదరి (ఆంధ్ర యూనివర్శిటీ సెనెట్ సభ్యులు)

వి. యస్. ఆర్. కళాశాల ఉపాధ్యక్షులు)

ఉపాధ్యక్షులు: డా. యస్. వి. కృష్ణారావు (యస్. వి. ఆర్. యం కళాశాల, నగరం, పాలక వర్గ కార్యదర్శి)

కార్యదర్శి: డా. బి. వీరారెడ్డి. సంయుక్త కార్యదర్శి: డా. యస్. హారనాథబాబు.

రాష్ట్ర కౌన్సిల్‌కు ప్రతినిధి డా. టి. సత్యనారాయణ, కేంద్ర కౌన్సిల్‌కు ప్రతినిధి డా. బి.పుల్లయ్య

—o:o—

పొగనారు మళ్లకు తెగులు

విజయవాడ, సెప్టెంబరు 14: ఒంగోలు జిల్లా చీరాల తాలూకాలో, గుంటూరు జిల్లా బాపట్ల తాలూకాలో పొగనారులకు భయంకరమైన తెగులు తగిలి, తెల్లనారేపరికిపురుగులు నారు మొత్తాన్ని తినివేయడం జరుగుచున్నదని శాసన సభ్యుడు శ్రీ ప్రగడకోటయ్య తెలియచేస్తున్నారు. వారింకా యిలా అన్నారు.

"ఇంతకు ముందెన్నడు యిట్టి తెగులు పొగ నారుకు తగలలేదు. ఇప్పటికప్పుడే కాడూరివారి పాలెం, బాయనవారిపాలెం, చీరాల, బాపట్ల, ఈపూరుపాలెం ప్రాంతములో రెండు వందల ఎకరాల నారు పర్యనాశనమై పోయింది. ఎకరానికిరు. 500లకు పైగా రైతు నష్టపడటమే గాక, మరల నారు పెంచటానికి తగిన వనరులు లేక యిబ్బంది పడుతున్నారు.

పొగాకు అభివృద్ధికై పని చేస్తున్న అధికారులు యీ విషయమై పట్టించుకొని మిగిలి వున్న పొగనారును యీ భయంకరమైన తెగులునుండి రక్షించటానికి కృషి చేయాలని కోరుతున్నారు.

చీరాల తాలూకాలో హిస్సా తెగులు

చీరాల, సెప్టెంబర్ 14 : చీరాల తాలూకాలో హిస్సాతెగులకు గురియైన పరిచేల సంరక్షణకు ప్రభుత్వం వెన్వెంటనే సహాయ పడాలని కోరుచూ ఆంధ్రకాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడకోటయ్య ఇలా తెలియ చేస్తున్నారు.

చీరాల తాలూకా యీ నాడు ఒంగోలు జిల్లాలో భాగం అయినప్పటికీ, అది కృష్ణా జిల్లాలో అంతర్భాగము. గుంటూరు జిల్లాలో పరిచేలకు తగిలిన హిస్సాతెగులు యీ తాలూకాలోని పరిచేలకు కూడా తగిలింది. ఇప్పటికే ఆరువేల యకరాలకు పైబడి యీ తెగులుకు గురియైనాయి. మిగిలిన ఆయకట్టు కూడా తెగులుకు గురి అవుతుందన్న భయం వుంది. ప్రకృతిజిల్లాలో తెగులు నివారణకు ప్రభుత్వం రైతులకు సగము ధరాలాలు యిచ్చి, మందులను తక్కువ ధరలకు అందచేస్తున్నది.

మందులు చల్లడానికి వ్యవసాయ డిమాన్‌స్ట్రేటరువద్దగాని, పంచాయితీ సమితి కార్యాలయంలోగాని ఉపయోగపడే స్ప్రేయర్లు లేవు.

ఈ విషయాన్ని కూడా ప్రభుత్వం గుర్తించి, విమానాల ద్వారా మందులు చల్లించే కార్యక్రమంకు పూనుకోవాలి. మందుల కొరకు యిస్తున్న సగము నిరాకరణలు పెంచాలి. యిచ్చే మందులు కల్తీవికాకుండా చూడాలి. ఈ కార్యక్రమము వెన్వెంటనే జరుగక పోతే పనే కాగలదు.

యజమాని కార్మికుల సత్సంబంధాలు

త్వరలో నూతన కార్మిక చట్టం

కార్మికమంత్రి సంజీవరెడ్డి ప్రకటన

విజయవాడ, సెప్టెంబరు 14: యజమానులు కార్మిక సంఘాలతో స్నేహం కలుగచేసుకోకుండా కార్మికులు ఆనవసరంగా చట్టాన్ని ఉల్లంఘించి సమ్మెలు చేయకుండా, నేనే త్వరలో ఆంధ్రప్రభుత్వం ఒక చట్టాన్ని చేయబోతున్నదని ఆంధ్రకార్మిక మంత్రి శ్రీ జి. సంజీవరెడ్డి ఇక్కడ శనివారం ప్రకటించారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారికి జైలు శిక్షకూడా విధింపబడుతుందని అయితే అనవసరంగా అక్రమంగా యజమానులకు యిబ్బందులు కలుగకుండా తగిన చర్యలు తీసుకోబడతాయని ఆయన హామీ యిచ్చారు.

కార్మికుల పరిస్థితులు మెరుగు పడితే కాని దేశం శాంతియుతంగా అభివృద్ధి చెందదని శ్రీ సంజీవరెడ్డి హెచ్చరించారు. అందువల్ల ధనవంతులు, పెట్టుబడి దారులు, పెద్ద వ్యాపారస్తులు కేవలం స్వార్థంతో ధనం ఆర్జించి కూడబెట్టటంకాక దేశభవిష్య శ్రేయస్సు, కార్మికుల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకుని వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

కార్మికులకు గ్రేట్యుటీ చెల్లించటం విషయంలో అందరు అంగీకరించిన విధానమే కదా అన్నారు. పనులకు సెలవు రోజులు, పని గంటల విషయంలో గుర్తూస్తాలున్నప్పటికీ, లేక యజమానే నిర్వహించుకుంటున్న పనే అనే విచక్షణ లేకుండా అందరికీ ఒకే విధంగా వర్తించేట్టు సెలవు రోజున అందురూ పనులు మూయ వలసిందేనని రాత్రి 8 గంటల తరువాత కొట్లు తెరచి వుండకూడదని శ్రీ సంజీవరెడ్డి వివరించారు.

విజయవాడ క్లాత్ మ్యూటాపర్కర్సుయూనియన్ ఆధ్వర్యాన శ్రీ సంజీవరెడ్డికి సోమవారం సాయంత్రం క్లాత్ మర్చంట్సు జూబిలీ హాలులో సన్మానం జరిగింది. ముటాపర్కర్సు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఉయ్యూరు పాండు రంగారావు సన్మానపత్రం సమర్పించి, నూతన పథకాలు బహూకరించి సన్మానించారు.

శ్రీపురుషోత్తమట్రస్టు ఎం. ఎల్. ఏ. అధ్యక్షత వహించి కార్మికుల శ్రేయస్సు ఆశించే శ్రీమతి ఇందిరాగాంధి అనేక చర్యలు తీసుకొంటోందన్నారు. కేంద్ర కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్య, రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ జి. సంజీవరెడ్డి యిద్దరూ కార్మికులలో మంచి పనివారే కాబట్టి వారిరువురు కార్మిక శ్రేయస్సు కోసం ఎంతో కృషి గన్నారు.

శ్రీయుతులు ఆర్. ఎస్. ఎస్. నాగేశ్వరరావు, రామరావు, పచ్చిపులుసు వెంకటసుబ్బారావు గారలు ప్రసంగించారు.

శ్రీ పచ్చిపులుసు వెంకట సుబ్బారావు చేంబర్‌ఆఫ్‌కామర్సు తరపున శ్రీ సంజీవ రెడ్డికి ఒక మెమొరాండం సమర్పించారు.

శ్రీ వి. నాగభూషణం స్వాగతం పలికి వందన సమర్పణ చేశారు.

పథమంలో అనేక కార్మిక సంఘాల ప్రతినిధులు శ్రీ సంజీవరెడ్డికి పుష్పమాలలు సమర్పించారు.

—:o:—

రాజమండ్రి కిరాణా వర్తక సంఘం

రాజమండ్రి, సెప్టెంబరు 14 : రాజమండ్రిలోని పప్పులు కిరాణా చిల్లర వర్తకుల సంఘ వార్షిక సమావేశము యిటీవల శ్రీ గ్రంధి వెంకట సూర్యనారాయణమూర్తి అధ్యక్షతను జరిగింది.

1969—69, 69—70 సంవత్సరాల జమాఖర్చుల నివేదికను శ్రీ లోలుగు బోగారావు ప్రతిపాదించగా— సమావేశంవారు ఏకగ్రీవంగా ఆమోదించారు. సర్వశ్రీ గ్రంధి వెంకట సూర్యనారాయణమూర్తి అధ్యక్షులుగానూ, అప్పం సుబ్బారావు, బనిగిచర్ల వెంకట సుబ్బయ్య: ఉపాధ్యక్షులుగానూ, లోలుగు బోగారావు: కార్యదర్శిగానూ, శ్రీ జల్లు వరసింహారావు: కోశాధికారిగానూ మరి 24 మంది కార్యనిర్వాహక వర్గ సభ్యులుగానూ ఎన్నికైనారు.

సంఘానికి స్వంతభవన సేవరణకు అత్యవసరంగా కృషి చేయాలని, శ్రీ పెరుమాళ్ళ సూర్యనారాయణమూర్తి ఉద్బోధించారు. సర్వశ్రీ కర్రి వీరరాఘవరెడ్డి, బాదంరంగ నాయకులు, పువ్వల వీరయ్య, పోతూరి చిన బ్రహ్మయ్య, కనిగి చర్ల వెంకట సుబ్బయ్య ప్రభృతులు ప్రసంగించారు.

—:o:—

అక్కినేని నాగేశ్వరరావు రష్యా పర్యటన వాయిదా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 14 : చలనచిత్ర నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, నిర్మాత శ్రీ తమ్మారెడ్డి కృష్ణమూర్తి గారల రష్యా పర్యటన వాయిదా పడ్డది.

తాస్కెంట్‌లో యీ నెల 15వ తేదీన జరుగనున్న అంతర్జాతీయ చలనచిత్రోత్సవానకు వీరిరువురినీ ఆహ్వానించటం జరిగింది. అయితే యీ ఉత్సవం వాయిదా పడిన కారణంగా వీరి పర్యటన కూడా వాయిదా పడ్డది.

యీ సంవత్సరము రైతులు పూర్తిగా దెబ్బతిన్నట్లే, ఆహార ధాన్యాల ఉత్పత్తి పడిపోయి

మార్కెటింగ్ యార్డులు

మంత్రి శ్రీ రామచంద్రరావు కళ్యాణి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 14: ఆంధ్రప్రదేశ్ మార్కెటింగ్ శాఖలో ఇద్దరు అసిస్టెంటు ఇంజనీర్లు స్థానే ఇరవయ్యారు ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఒక అసిస్టెంట్ ఇంజనీర్ ఉంటారు.

పై ఇద్దరు ఇంజనీర్లు మార్కెటింగ్ కమిటీ భవనాల నిర్మాణం విషయాలను, రోడ్లు వేసే పనులను చేయటం, నీళ్ల సప్లయి విషయాలు (వాటర్ వర్క్సు), రాష్ట్ర మంతటా రైతుల సౌకర్యార్థం అతిథి గృహాల నిర్మాణం విషయాలను చూస్తారు.

తెలంగాణా ప్రాంతంలో మార్కెట్ యార్డులు నిర్మాణానికిగాను ఈ సంవత్సరం రు. 5 లక్షలు ఖర్చు చేయగలమని రాష్ట్ర మార్కెటింగ్ వ్యవహారాల మంత్రి శ్రీ రామచంద్రరావు కళ్యాణి నిన్న విలేకరులకు తెలియజేశారు.

ఆంధ్ర ప్రాంతంలో అయిదారు ప్రదేశాలలో మాత్రమే మార్కెట్ యార్డులు ఉన్నవని ఆయన అన్నారు. నిధులు ఉండటమూ, ఆధారపడి ప్రతి మార్కెటింగ్ కమిటీ ప్రాంతానికి ఒక యార్డు నిర్మాణం చేయుటకు కృషి చేస్తున్నామనీ, మార్కెట్ యార్డుల కోసం స్థలాలను కొనటం కూడా జరుగుతున్నదనీ మంత్రి తెలిపారు.

—:o:—

ఆర్.ఎస్.ఎస్. నిషేధ ప్రయత్నాలు

గుంటూరు సభలో నిరసన

గుంటూరు, సెప్టెంబరు 14 : స్వాతంత్ర్యం, క్రమశిక్షణ, దేశభక్తి, ప్రజాస్వామ్యం, జాతీయ సమైక్యతకోసం 45 ఏండ్లుగా కృషిచేస్తున్న రాష్ట్రీయ స్వయంసేవకసంఘమును నిషేధించుటకు ప్రభుత్వము కావించుచున్న కుటిల రాజకీయ ప్రయత్నములను విరమించవలసిందిగా కోరుతూ శనివలఇక్కడ గాంధి పార్కులో జరిగిన బహిరంగసభలో తీర్మానించారు.

ఆర్.ఎస్.ఎస్. పై ప్రభుత్వం ఆరోపించిన సమరము రాజ్యాంగం ప్రసాదించిన స్వాతంత్ర్య భావనకు విరుద్ధమని ఆ తీర్మానంలో వివరించారు.

ఈ సభకు జిల్లా సంస్థా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కొమిరెడ్డి సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీమతి గాంధి వైనాంటీ ప్రభుత్వం దేశద్రోహులైన ఉభయకమ్యూనిస్టులలోను, మతతత్వ పార్టీలైన ముస్లింలీగు అకాలీదల్‌లతోను చేర్పాటు దోరణి గల డి.ఎం.కె. తోను ఆధారపడి లవకాశవాద రాజకీయములను పాటిస్తూ రాజ్యాంగబద్ధముగా నడుస్తున్న ఆర్.ఎస్.ఎస్.ను నిషేధించడానికి ప్రయత్నించడం శోచనీయమని శ్రీ సుబ్బారెడ్డి వివరించారు.

రాష్ట్ర స్వతంత్ర యూత్‌పోరం నాయకుడు శ్రీ గురుజాలా పాండు రంగారావు, శ్రీ జి.వి.ఎల్.నరసింహారావు, ఆర్ ఎస్.ఎస్. విభాగ్‌ప్రచారక్ శ్రీ బి.హెచ్. దుర్గాప్రసాద్ ప్రసంగించారు.

—:o:—

రైల్వే మజ్దూర్ యూనియన్ దొనకొండశాఖ ఎన్నికలు

విజయవాడ, సెప్టెంబరు 14: దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ దొనకొండ బ్రాంచి సర్వ సభ్య సమావేశం విజయవాడ డివిజన్ యూనియన్ అధ్యక్షులు శ్రీ కె. ఎస్. ఎస్. మూర్తి అధ్యక్షతన జరిగి ఎన్నికలు నిర్వహింపబడ్డాయి.

శ్రీయుతులు పి. దొరైస్వామి (అధ్యక్షులు) జి. వెంకటేశ్వర్లు, (కార్యదర్శి), మస్తాన్‌రావు (కోశాధికారి), పి. లక్ష్మణస్, కె. ఎస్. ఆర్. కె. మూర్తి, మహబూబ్‌పీరాన్, డి. హెచ్. బసవ పున్నయ్య (ఉపాధ్యక్షులు), ఆశీర్వాదం, దేవానంద, ఏకాంబరం (సహాయ కార్యదర్శులు) ఎన్నికైనారు.

తరువాత బ్రాంచి చేర్మెన్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో శ్రీ కె. ఎస్. ఎస్. మూర్తి ప్రసంగిస్తూ, వివిధ తరగతులకు చెందిన ఉద్యోగుల సంఘాల మూలంగా ఉద్యోగులకు మధ్య పెడు తున్నారు. గుర్తింపు బడిన యూనియన్‌లో దీర్ఘకాలం సంప్రదింపులు జరిపి అన్ని తరగతి ఉద్యోగులకు అనేక ప్రయోజనాలు సమకూర్చి పెట్టాయని వివరించారు. ఉద్యోగులందరు సమైక్యంగా యూనియన్ పతాకం క్రింద కృషి చేయాలని ఉద్బోధించారు. శ్రీ జి. వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ యీ డివిజనులో అధికారులు పాదుపు పేరుతో చిన్న ఉద్యోగాలను చాలా వాటిని భర్తీచేయటం లేదని కొందరి జాతీయ పండుగ రోజు వేతనం చెల్లించకుండా అదా చేయటానికి ఆ రోజులలో పనినుండితీసివేస్తున్నారని ఆరోపించారు.

శ్రీయుతులు పి. లక్ష్మణస్, ఎ. పెద్దిరాయుడు, ప్రసంగించిన తరువాత సభాధ్యక్షులు శ్రీ దొరైస్వామి ప్రసంగించారు.

రాష్ట్రపతికి జనాభీష్ట పత్ర సమర్పణ

2 లక్షల సంతకాలు సేకరించాలనిగుంటూరుజిల్లా జనసంఘం నిర్ణయం

గుంటూరు, సెప్టెంబరు 14: పౌరులకు సృష్టి అధికారం రాజ్యాంగం ప్రాథమిక సత్వాలలో చేర్చాలని, అణుబాంబు నిర్మాణంతో సహా అన్ని అణుశక్తి కార్యకలాపములు చేపట్టాలని, 18 ఏండ్లు నిండిన వారందరికీ వోటింగ్ హక్కు యివ్వాలని కేంద్ర ప్రభుత్వమును ఒప్పించవలసిందిగా రాష్ట్రపతిని అర్థిస్తూ 2 లక్షల మంది సంతకాలతో జాతీయ జనాభీష్ట పత్రం సమర్పించాలని ఇటీవల జరిగిన గుంటూరు జిల్లా భారతీయ జనసంఘం కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు. జాతీయ స్థాయిలో కోటిమంది సంతకాలు సేకరించి ఈ పత్రం రాష్ట్రపతికి అక్టోబర్‌లో సమర్పిస్తారు.

గుంటూరు జిల్లాలో సెప్టెంబర్ మాసం అంతా ప్రచారం జరిపి 2 లక్షల సంతకాలు సేకరించాలని ఈ సమావేశం నిర్ణయించింది. సమావేశానికి జిల్లా సంఘం అధ్యక్షులు శ్రీ దొడ్డాల వెంకట్రావు అధ్యక్షత వహించారు. రాష్ట్ర సంఘటనా కార్యదర్శి శ్రీ గోపాలరావు టాకూర్ ప్రత్యేక ఆహ్వానంపై హాజరయ్యారు.

దేశంలో సాగుకు పనికి రాని నిరుపయోగపు భూములు లేని నిర్జీత కాలంలో భూమి లేని పేద కర్షకులకు ప్రత్యేకించి నిమ్న తెగలు,కులాలు నెనుకబడిన తరగతుల వారికి పంపిణీ చేయాలని రాష్ట్రపతికి సమర్పించే విజ్ఞాపన పత్రం ముసాయిదాలో పేర్కొన్నారు. గిట్టుబాటు కాని భూపరిమితి గల రైతులకు పన్ని లేకుండా 5 ఏండ్లలో తీర్చుకొనే విధముగా పరపతి సౌకర్యం కలిగించాలని సమావేశంలో కోరారు.

జిల్లాలో ఈ కార్యక్రమం ప్రచారం చేయడానికి శ్రీ కర్ణపూడి రామచరావు శ్రీ వడ్లమూడి పూర్ణచంద్రరావు పొన్నూరు, మంగళగిరి, అనురావతి, ప్రత్తిపాడు, పల్నాడులలో పర్యటిస్తారు. శ్రీ కె. వి. కేశవగిరిరావు తెనాలి, దుగ్గిరాల నియోజక వర్గాలలోను, శ్రీ లక్కరాజు రామనాథరావు, బాపట్ల, చీరాల నియోజక వర్గాలలోను, శ్రీ పర్చూరి రాధాకృష్ణమూర్తి, చీరాల, పర్చూరుపేట, విజయకొండ, శ్రీ దొడ్డాల వెంకట్రావు, శ్రీ వి. భవేంద్రనాథ్ వింకలూరిపేట, పత్తిపాడు, పిడుగురాళ్ల, శ్రీ కొర్రిపర్తి వెంకటేశ్

మా రెకెట్ ధరలు

మదరాసు, సెప్టెంబరు 12 : ఈ వారం దక్షిణభారతాన్ కేంద్రాలలో ముఖ్యంగా విజ్ఞపురం, కడలూర్, పన్‌రుటి, వృద్ధాచలం మార్కెట్‌లకు వేసవి 'కోరమాండల్' గింజలు బాగా ఎక్కువగా వచ్చాయి. వారాంతంలో పళ్ళాధరలు 80 కిలోగ్రాముల బస్తా ఒకటికి రు 190, 196 మధ్య నిలకడగా వున్నాయి

మదరాసు నగరంలో వేసవి కోరమాండల్ గింజలు రోజుకు 200—300 బస్తాల మధ్య ఎక్కువగా వచ్చాయి. వారంమొదట్లో రు. 194 పలికిన పళ్ళాధరలు శుక్రవారం నాడు 190కి కు దిగివచ్చాయి. స్థానికంగా నూనె తయారుచేసే వారు మాత్రం తమ అవసరాల కోసం కొద్ది మొత్తాల్లో కొనుగోలు చేస్తూనే వచ్చారు.

క్రిందటి వారం వెనుకంజ వేసిన తరువాత నూనె మార్కెట్ యీవారం తిరిగి పుంజుకుంది. వారంచివరి రోజుల్లో ధరలు క్రమంగా పెరుగుతూ వచ్చాయి. ఆదోని, బొంబాయి, కలకత్తా నూనె మార్కెట్‌లలో ధరలు కూడా పెరగటమే యీ పరిస్థితికి కొంత కారణమని పేర్కొనబడింది. బొంబాయిలోను, ఉత్తరదేశంలోని యితర ప్రాంతాలలోను వేరుశనగ నూనెకు కొరత ఏర్పడి వుండటమే బొంబాయి, కలకత్తా, తదితర ఉత్తరాది వనస్పతి ఫ్యాక్టరీలవారు వ్యాపారులు బాగా కొనటం గూడా యిక్కడ ధర పుంజుకోటానికి కొంతవరకు కారణమని తెలియజేయబడింది. వారం ఆరంభంలో కలకత్తాకు రైళ్లలో పరుకు బుకింగు లేకుండా చేయబడింది కలకత్తా వ్యాపారులు, రెండవ, మూడవ వారపు డెలివరీలకు రు 473—471 మధ్య పరుకు కొంటూ వచ్చారు రెండవ వారపు డెలివరీ రు. 480—481, మూడవవారపు డెలివరీకి రు.477—478 మధ్య వ్యాపారం నడిచింది. 15వ డెలివరీలకు శుక్రవారంనాడు ఒక్కసారిగా రు 485—490కి ప్రాకింది.

శనివారం మధ్యాహ్నం రేటు రు 488గా వుంది.

హైదరాబాదు మార్కెట్

హైదరాబాద్, సెప్టెంబర్ 14 :

శ్రీ కె. జయప్రకాశరావు అండ్ కంపెనీ ఉస్మాన్‌గంజ్, హైదరాబాద్.

తెల్ల జొన్నలు	81—85
పచ్చి జొన్నలు	55—56
పక్వ జొన్నలు	59—65
[illegible]	355—360
[illegible]	125—135
[illegible]	110—120
[illegible]	80—90
[illegible]	90—110
[illegible]	105—112
[illegible]	42—43
[illegible]	65—85
[illegible]	62—63
[illegible]	42—50
[illegible]	45—50
[illegible]	485—550
[illegible]	210—250
[illegible]	—
[illegible]	50—51
[illegible]	110—115
[illegible]	140—145
[illegible]	225—250
[illegible] —పెద్దది	280—290
[illegible]	148—151
పెద్ద కందిపప్పు	188—192
చిన్న కందిపప్పు	178—182
పెసర పప్పు	154—156
శనగ పప్పు	138—141
మినపప్పు	118—119
పచ్చిబఠాణీపప్పు	114—122
ఉలియాలు	220—230
ఆలూతీకాయ	185—190

వెండి ధరలు:

ముద్రాల రాఘవులుగారి చంద్రయ్య

1. వెండిధర 1 కిలో	495—00
2. వెండిధర 10 గ్రాములు	5—05

మద్రాసు మార్కెట్

మద్రాస్, సెప్టెంబర్ 14 :

వెండి ధరలు

వెండి కిలోగ్రాం	520—00
వెండి చిల్లర ధర 99 గ్రాం.	5—30
లోకల్ సిల్వర్ కిలోగ్రాం	510—00

బంగారం ధరలు

(14 క్యారెట్ల బంగారం)

1 గ్రాం చిల్లరగా	12—00

ఎగల బంగారం 22 క్యారెట్లు

1 గ్రాం చిల్లరగా	18—25

24 క్యారెట్‌లు శుద్ధ బంగారం

10 గ్రాములకు	185—50

వేరుశెనగ నూనె

మద్రాసు గిడ్డంగి వద్ద చిల్లరగా

100 కిలోగ్రాములకు టోకు ధర (నామినల్)	474—00

అమ్మకం అవసరాదనం

చిల్లర ధర కిలో 1 కి	5—15

వేరుశెనగ కాయలు

80 కిలోగ్రాంస్

కొత్త వేసవికాలపువంట	193—00

అముదం

100 కిలోగ్రాంస్

చిల్లర ధర	390—00
టోకు ధర	375—00

పేలం—లోటస్ స్పెషల్ బ్రాండ్ 16.05 కిలోగ్రాంస్

టిన్ను 1 కి	60—00

కొబ్బరినూనె

క్లాస్ యం. యం. యస్. మిల్

ఎం. ఎస్. 16—06 కి.గ్రా	132—133

వేరుశెనగపిండి

70 కిలోగ్రాముల బస్తా

పి. ఎస్. ఆయిల్ కేక్ క్వాలిటీ	46—50

నువ్వుల నూనె

అగ్‌మార్క్ 17 కిలోగ్రాం	81—00
చిల్లర ధర 1 కి గ్రా.	5—25

పంచదార

(100 కిలోగ్రాములు)

బోనస్ మార్కెట్ ధర	174.75 నుంచి 175.75

విజయవాడ మార్కెట్టు

విజయవాడ, సెప్టెంబర్ 14: విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు విన్న అండజేసిన 11—9—70వ ఉత్పత్తిదారులనుండి కొనుగోలుజేసిన వ్యవసాయపంటల టోకుధరలు (క్వింటాలు అనగా 100 కిలోగ్రాములు లేదా 220 వర్ల పౌనులు) (నుంచి ఖర్చులు, పన్నులు మినహా.)

ధాన్యం

విజయవాడ నెంబర్లు	66—65
గుడివాడ నంబర్లు	64—00
కాకినాడ—కిచిడి	68—00
పార్వతీపురం పన్నాలు	68—00

అక్కుల్లు ధాన్యం

విజయవాడ పాతవి	54—35
గుడివాడ	54—00
కాకినాడ	58—67
పార్వతీపురం రాసులు	62—00

నంబర్లు బియ్యం

విజయవాడ	120—00
గుడివాడ	118—00
కాకినాడ : కిచిడి	120—00
పార్వతీపురం పన్నాలు	109—00

అక్కుల్లు బియ్యం

విజయవాడ పాతవి	96—00
గుడివాడ	95—00
కాకినాడ—కిచిడి	100—00
పార్వతీపురం రాసులు	101—00

నార

విజయనగరం—1వ రకం	142—00
2వ రకం	136—64
3వ రకం	131—28

వేరుశెనగ కాయలు

విజయవాడ	—
ఆదోని	172—50
కడప	172—50
చిత్తూరు	
అనంతపురం	
విజయనగరం	
తెనాలి	

వేరుశెనగ పప్పు

విజయవాడ	227—00
ఆదోని	231—25
కడప	235—00
చిత్తూరు	
అనంతపురం	
విజయనగరం	
తెనాలి	

వేరుశెనగ నూనె

విజయవాడ	
గుంటూరు	525—00
ఆదోని	522—00
చిత్తూరు	510—00
అనంతపురం	490—00
విజయనగరం	530—00
తెనాలి	522—22

అపరాలు: కందులు

విజయవాడ	—
రాజమండ్రి	
గుంటూరు	115—00
పార్వతీపురం	110—00
ఒంగోలు	110—00

మినుములు

విజయవాడ	98—00
రాజమండ్రి	115—00
గుంటూరు	
పార్వతీపురం	
ఒంగోలు	

పెసలు

విజయవాడ	
రాజమండ్రి	
గుంటూరు	605—00
పార్వతీపురం	
ఒంగోలు	

శనగలు

విజయవాడ	
గుంటూరు	90—50

జీడిపప్పు

వేటపాలెం—అమెరికన్ ఇండియన్	120—00
బద్దలు	80—00
ముక్కలు	—

మొర్రి—అమెరికన్‌రకం

దేశవాళి	
బద్దలు	
ముక్కలు	

బెల్లము 1వ రకం

అనకాపల్లి	
పిందూపురం	
చిత్తూరు	
తాడేపల్లిగూడెం	
తురి	90—00

3—వ రకం

అనకాపల్లి	80—00
పిందూపురం	110—00
చిత్తూరు	70—00
తాడేపల్లిగూడెం	—
తురి	75—00

పసుపు కొమ్ములు

దుగ్గిరాల	292—50
కడప	258—00

దుంపలు

దుగ్గిరాల	269—50
కడప	256—00

పచ్చిమిర్చి లావురకం

విజయవాడ	60—00
ఏలూరు	—

పచ్చిమిర్చి-సన్నరకం

విజయవాడ	70—00
ఏలూరు	—
రాజవ	100 కి.గ్రా 00—

నువ్వులు

తురి ఎర్రవి	200—000
నల్లవి	200—000

బొగాకు

విజయవాడ (ఉత్తరాది)	620—00

చింతపండు 1 వ రకం

పిందూపురం	—

2 వ రకం

పిందూపురం	—
చిత్తూరు	200—00

నిమ్మకాయలు. పెద్దవి 1000 కి

విజయవాడ	35—00
తెనాలి	—
ఏలూరు	—
పాలకొల్లు	35—00
నెల్లూరు	27—00

నిమ్మకాయలు-చిన్నవి

విజయవాడ	25—00
తెనాలి	—
ఏలూరు	—
పాలకొల్లు	20—00
నెల్లూరు	10—00

ప్రత్తి:

ఆదోని పారం	179—00
ఆదోని లక్ష్మి	—

దూది:

ఆదోని పారం	—
ఆదోని లక్ష్మి	—

ఉల్లిపాయలు:

బళ్ళారి రకం

తాడేపల్లిగూడెం	57—50
హిందూపురం	45—00
కడప	50—00

సాటు రకం

హిందూపురం	30—00

తిరుచురు రకం

తాడేపల్లిగూడెం	37—50

జొన్నలు

అనంతపురం—తెల్లవి	75—00
పచ్చవి	68—00
నరసరావుపేట—పచ్చవి	65—00

నెయ్యి

ఒంగోలు	1020—00
గుంటూరు	103—00

మిర్చి జి 2 ఒకటవ రకం

గుంటూరు	530—00

జి 2 రెండవ రకం

గుంటూరు	—

కొబ్బరికాయలు 1000 కి

విజయవాడ కొత్తవి	700—00
విజయవాడ పాతవి	740—00
రాజమండ్రి కొత్తవి	580—00
రాజమండ్రి పాతవి	700—00
పాలకొల్లు కొత్తవి	600—00
పాతవి	700—00

బిల్కు ప్రాజెక్టు:

పాలు లీటరు 1 కి టోన్డ్	1—10
నెయ్యి కిలో కి	11—50

ఫారమ్:

కోడిమాంసము కిలో 1 కి	—
కోడిగ్రుడ్లు 1 కి ఎక్స్ట్రా లార్జ్	0—28
" లార్జ్	0—26
" మీడియమ్	0—24
పందిమాంసం కిలో 1 కి	5—00
పంది వారు కిలో 1 కి	6—00

బాన్, సెప్టెంబరు 14: జర్మన్ ఏడారిలో ఆరబ్ గెరిల్లాల అధినంలోవున్న ఆరుగురు పశ్చిమ జర్మనీ పౌరుల విడుదల విషయమై తమకు, గెరిల్లా నాయకులకు మధ్య ఒప్పందం కుదిరినట్లు వచ్చిన వార్తలు నిజం కాదని పశ్చిమజర్మనీ ప్రభుత్వం వేడిక్కడ ప్రకటించింది.

వరగాని (ప్రతిపాడు పంచాయతి సమితి) గ్రామ విద్యుద్దీపములకు శ్రీ కాసు వెంగళరెడ్డి ప్రారంభోత్సవం జరిపి ప్రసంగిస్తున్న దృశ్యము. జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ మేడూరి నాగేశ్వరరావు, సమితి అధ్యక్షులు శ్రీ కిల్తూరి నాగేశ్వరరావుగార్లమకూడా ఈ చిత్రంలో చూడ. చ్చు.



వెల్లూరుతాలూకా నంగిం గ్రామములో హైస్కూలు భవనానికి ఉ. ప్ర. గవర్నర్ శ్రీ గోపాలరెడ్డి ఈ నెల 6వ తేదీన ప్రారంభోత్సవం సేశారు

రాష్ట్రాలకు స్వయం నిర్ణయ ప్రతిపత్తి

రాజ్యాంగ సవరణకు తగు చర్యలు తీసుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి

మద్రాసు, సెప్టెంబర్ 14 :

రాష్ట్రాలకు స్వతంత్ర ప్రతిపత్తి, కేంద్రంలో సంయుక్త పరిపాలనకు వీలుకలిగించేవిధంగా రాజ్యాంగంలో మార్పులు తెచ్చేదృష్టితో చర్చలు ప్రారంభించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరుతూ ద్రవిడ మున్నేట్రకజగగ అధ్యక్షుడు ఇక్కడి రెండురోజులపాటు జరిగిన సమావేశం ఒక తీర్మానం ఆమోదించింది.

తమిళనాడు ముఖ్యమంత్రి, డి. ఎం. కె. అధ్యక్షుడు శ్రీ కరుణానిధి ఈ తీర్మానం ప్రతిపాదించారు. ఇప్పటివరకు కేంద్రం చేతిలో కేంద్రీకృతమై వున్న అధికారాల పంపిణీకి రాజ్యాంగంలో మార్పులు అవసరమని, దీనివల్ల స్వతంత్ర ప్రతిపత్తి గల రాష్ట్రాలు కేంద్రాన్ని పటిష్టం చేసి, దేశ సమగ్రత, సమైక్యతను పెంపొందించ గలవని ఈ తీర్మానం పేర్కొన్నది.

శ్రీ కరుణానిధి మహాసభలో ముగింపు ఉపన్యాసం ఇస్తూ, ఈ కోర్కెకు అనుకూలంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించడానికి తమ పార్టీ సభ్యులు గ్రామాలలో పర్యటన జరపాలని కోరారు.

ఈ విషయము తగు ప్రచారం చేసేందుకు ఆయా రాష్ట్రాలకు ఇలాంటి సభలు నిర్వహించవలసిందిగా, ఈ సభకు హాజరైన ఇతర రాష్ట్రాల నాయకులకు కూడా ఆయన సూచించారు.

రాష్ట్రాలకు స్వయం నిర్ణయ ప్రతిపత్తి కావాలన్న కోర్కె నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలోను, ధరల అదుపు విషయంలోను డి.ఎం.కె. ప్రభుత్వం వైఫల్యాన్ని కప్పిపుచ్చుకొనడానికి చేస్తున్న ప్రయత్నమని రాష్ట్ర సంస్థా కాంగ్రెస్ చేస్తున్న విమర్శకు శ్రీ కరుణానిధి బదులు చెబుతూ ఈ సమస్యల పరిష్కారానికే రాష్ట్రాలకు విస్తృతాధికారాలు అవసరమన్నారు.

తమకు గల అధికారాలు పరిమితమైనప్పటికి, డి. ఎం. కె. ప్రభుత్వం ఎన్నో విజయాలు సాధించినదని, ఇంకా ఎక్కువ ఫలితాలు సాధించ గోరుతున్నదని, అందుకేరాష్ట్ర స్వయం నిర్ణయక ప్రతిపత్తిని, విస్తృతాధికారాలను కోరుతున్నదని ఆయనఅన్నారు

రాష్ట్రానికి ప్రత్యేక పతాకం కావాలన్న కోర్కె రాష్ట్ర స్వయం నిర్ణయ ప్రతిపత్తి కోర్కెలో భాగమని ఆయన అన్నారు. ప్రత్యేక పతాకాన్ని అమోదించినట్లయితే, రాష్ట్ర స్వతంత్ర ప్రతిపతి కూడా సిద్ధించ గలదన్నారు.

మైసూర్ దసరా

మాజీ మహారాజా పాల్గొనబోరట

బెంగుళూరు, సెప్టెంబర్ 14: మాజీ సంస్థానాధీశుల గుర్తింపు రద్దు చేస్తూ రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వు కారణంగా, ఈ ఏడు దసరా ఉత్సవాలలో తాను పాల్గొనజాలనని మైసూరు మాజీ మహారాజా శ్రీ జయచామరాజ వడయార్ ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్‌కు సూచించారు.

శ్రీ పాటిల్ నిన్న రాత్రి ఇక్కడ పత్రికా విలేఖరులకు, ఈ విషయం తెలియజేస్తూ ప్రతి ఏటా మైసూరులో జరిగే దసరా ఉత్సవాలలో మైసూరు మాజీ మహారాజా పాల్గొనడానికి ఎలాంటి అవరోధం వుండదన్నారు.

తాను మంత్రివర్గ సహచరులతోను, అధికారులతోను చర్చించగలనని ఆయన చెప్పారు.

దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు విషయమై సత్వరంగా నిర్ణయం తీసుకోవాలన్న దృష్టితో తాను మాజీ మహారాజాతో రెండుసార్లు సమావేశం జరిపానని శ్రీ పాటిల్ తెలిపారు.

మాజీ సంస్థానాధీశుల గుర్తింపు రద్దు కారణంగా ఇన్ని సంవత్సరాలుగా ఈ ఉత్సవాల నిర్వహణలో మాజీ మహారాజాకు ప్రభుత్వం అందజేస్తూ వచ్చిన సహకారం ఇక లభించబోదని తాను శ్రీ వడయార్‌కు స్పష్టం చేసినట్లు కూడా ఆయన వెల్లడించారు. అయితే ప్రయివేటు హోదాలో దసరా ఉత్సవాలలో మైసూరు మాజీ మహారాజా పాల్గొనడానికి ఎలాంటి అవరోధం వుండదన్నారు.

కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ చావలి శ్రీనివాసశాస్త్రి ఇటివల బందరు తాలూకా పోలవరం గ్రామంలో ఏడాదికి 3 పరిపంటల పథకంక్రింద 7 ఎకరములలో తైచుంగ్ నేటివ్—1వ సాగుచేసిన పొలమును పరిశీలించినప్పటి చిత్రము. ఇందులో అసిస్టెంటు కలెక్టరు శ్రీ కంగా మోహన్, జిల్లాపరిషత్ కార్యదర్శి శ్రీ సుబ్బయ్య, బందరు రెవెన్యూడివిజనల్ ఆఫీసరు శ్రీ ఎమ్.జి. శ్రీనివాసమూర్తి, రైతు శ్రీ తోట చినసుబ్రహ్మణ్యంగార్లు కలరు

రష్యా, చైనాల సోషలిజం మన దేశానికి పనికిరాదు

జనసంఘ్ విధానంపై వాజ్‌పేయి వివరణ

కొచ్చిన్, సెప్టెంబరు 14: రష్యా, చైనాల సోషలిస్టు పద్ధతులు గాకుండా మూడో రకమైన మధ్యస్థ విధానాన్ని భారతదేశం అనుసరించి న్యాయబద్ధమైన సమాజాన్ని, ప్రజాస్వామ్యాన్ని స్థాపించాలని జనసంఘం కోరుతున్నట్లు ఆ పార్టీ అధ్యక్షుడు శ్రీవాజపేయీ నిన్న యిచ్చట ప్రకటించారు.

కేరళలో ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తూ శ్రీ వాజపేయి విలేకరులతో మొదటి బహిరంగసభలో ప్రసంగించారు. ఈ నియోజకవర్గంలో జనసంఘం తరపున శ్రీ నటరాజన్ వైద్యర్ పోటీ చేస్తున్నారు. ఇదే నియోజకవర్గంలో మంత్రి ప్రముఖ కమ్యూనిస్టు నాయకురాలు శ్రీమతి గౌరి పి. పి. ఐ. నాయకుడు శ్రీ నదాబన్ పోటీ చేస్తున్నారు.

కేరళ ప్రజలు ఎప్పుడు పెట్టుబడిదారీ విధానమా, సోషలిజమా అనే విషయాన్ని పెట్టుకోక్కరలేదనీ, మీరు ప్రజాస్వామ్యాన్ని ఎన్నుకొంటారా, నియంతృత్వాన్ని వరించటమో తేల్చుకొనాలని శ్రీ వాజపేయి తమ ప్రసంగంలో అన్నారు.

ఆర్థికాభివృద్ధిలు ప్రభుత్వరంగం చేసే ఎట్టి సోషలిజంను అయినా తమ పార్టీ వ్యతిరేకిస్తుందనీ ప్రతి పౌరునికీ స్వేచ్ఛ, సమానావకాశాలు గల సమాజ నిర్మాణాన్ని తమపార్టీ కోరుతున్నదనీ ఆయన వివరించారు.

ఆర్థిక రంగంలో తన ప్రభుత్వం పొందిన పరాజయం నక్సలైట్లను అణచి వేయటంలో తాను మంత్రివర్గ సహచరులతోను, అధికారులతోను చర్చించగలనని ఆయన చెప్పారు.

నిజలింగప్ప గర్వం

కోజికోడ్, సెప్టెంబరు 14: సంస్థా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప తాము సిండికేట్ సభ్యుడైనందుకు గర్విస్తున్నామని వెల్లడి లుక్కడ చెప్పారు.

సిండికేట్ సభ్యుల ప్రధాని పదవి కోసం గాని, ముఖ్యమంత్రి పదవికోసం గాని, ఇతర పదవుల కోసంగాని ప్రయత్నాలు లేదని ఆయన అన్నారు.

మేము అధికారం గురించి ఎన్నడూ ఆలోచించ లేదు. ప్రజలకు సేవ చేయటంలోనే సంతోషం పొందాము. అలాంటి సిండికేట్‌లో సభ్యుడనైనందుకు నేను గర్విస్తున్నానని ఆయన చెప్పారు

సిండికేట్ సభ్యులంతా అధిక సంఖ్యాకులు దక్షిణ భారతానికి చెందిన వారని, అయన అన్నారు. కాని శ్రీ జగజీవన్‌రామ్, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి గార్ల మరణం తర్వాత ప్రధాన మంత్రిపదవిని ఎన్నికోవడంలో వారు ప్రాంతీయ తత్వం చూపలేదని ఆయనచెప్పారు.

పొందిన వైఫల్యాన్ని కప్పి పుచ్చుకొనటానికి ప్రధాని రాజభరణం రద్దు సమస్య చేపట్టినట్లు శ్రీ వాజపేయి విమర్శించారు.

"ఈ చిత్రం చూసి ప్రభుత్వం వారు రాజేష్‌ఖన్నాలాంటి గూఢచారులను నియమించడం చాలా అవసరం!" అని 'సెన్సార్' వీక్షకులు ఆకాంక్షసత్రికరించి రచించగా యిచ్చిన డి.బర్మన్‌ల అపూర్వ సృష్టి!

ఈవారం విడుదలవుతున్నది

డిటెక్టివ్



తప్పక చూడండి

తిలోత్తమ

అయిదేళ్ల బాలికను చూపి పతివ్రత అంటే నమ్మలేక పోయాను. మనసులోని అభిప్రాయాన్ని దాచుకోలేక బయట పెట్టాను - అంత మాత్రానికే అపహాస్యం చేసానని నన్ను మహర్షి వారుణంగా తపించడం న్యాయమా?

పియస్.ఆర్. పిక్చర్స్‌వారి

సుగుణ సుందరి కథ

నిర్మాత: పింజల సుబ్బారావు దర్శకత్వం: H.S.వేణు

స్టూడియో పాహిని

శ్రీలక్ష్మీనారాయణ పిక్చర్స్ రిలీజ్

రామయ్య నీటి వసతిగల పొలంలో కొన్నాడు. కొన్న పొలం నీటి దేనా బంగారం పండించాడు. రామయ్య గ్రోమోరే వాడతాడు.

ఎందుకో తెలుసా?

ఏడేటా పెద్ద పండించడం వలన భూమిలో తరిగే పోషక పదార్థాలు తిరిగి భర్తీ చేయక పోతే దిగుబడి తగ్గుతుంది. గ్రోమోర్ ఎరువులు, అమోనియా రూపంలో అందే నత్రజని, అంతా నీటిలో కరిగే భాస్వరామ్లం, సమానంగా ఎక్కువగా కరిగి వుంటంచేత పైర్లకు పూర్తి పోషణనిస్తాయి. గ్రోమోర్ ఎరువులు వరి, చెఱకు, జొన్న, మిరప—అన్ని పైర్లకు తప్పక వాడి ఎక్కువ పండించండి.

గ్రోమోర్ ఎరువులు గుళ్ళ గుండ్రంగా వుండం వల్ల, చల్లడానికి, మొక్కల మొక్కకు వేయడానికి, గొట్టంతో వేయడానికి వీలుగా వుంటాయి. గ్రోమోర్ 22-22-11 లోని పొటాషు కూడా నీటిలో పూర్తిగా కరుగుతుంది.

గ్రోమోర్ ఎరువులకయ్యే ప్రతి రూపాయి ఖర్చుకు కనీసం మూడు రెట్లు లాభం కన్పిస్తుంది. ఇకనుంచీ ఎరువు అని అడక్కండి గ్రోమోర్ అనే అడగండి.

గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 28-28-0
గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 20-20-0
గ్రోమోర్ యస్.ఎస్.పి. 22-22-11
గ్రోమోర్ యూరియా 46-0-0

Coromandel gromor కోరమాండల్ ఫెర్టిలైజర్స్

వెల వెలా పోయిన భూదేవిని

గ్రోమోర్‌తో

కళ కళా పండించు



చేనుకు చేవ, రైతుకు రొఖ్ఖం
చేకూర్చుటలో పెట్టింది పేరు— గ్రోమోర్

గ్రోమోర్ ఎరువుల వ్యాపార వివరములకు సంప్రదించండి:
ప్రధాన పంపిణీదారులు ఇ.ఐ.డి. ప్యారీ లిమిటెడ్, 66 రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్

AIY483-CF-32 T4

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3
Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667 & 5226